నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది (కాకి పై పద్యం)

కాక కాక యనుచు కేకపెట్టి పిలుచు
చుట్టునున్నవారి చుట్టమొలె
కసిరికొట్టు జనులు కనికరమును లేక
వదరుబోతువనుచు వాయసమును

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్ప్రెస్
తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 214 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 15-11 -2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


## జూబ్లీహిల్స్‌లో ప్రజలు
# విలక్షణమైన తీర్పు
### ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్ నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల -మిగతా 2 లో

## విధ్వంస రాజకీయాలను
# నమ్ముకున్న కాంగ్రెస్
### దేశం పట్ల ఆ పార్టీకి విజన్ లేదు

- కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం
- బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు
- బీహార్ తరవాత ఇప్పుడు తమ దృష్టి ఇక బెంగాల్‌పైనే
- బీజేపీ కార్యక్రమంలో విజయోత్సాహంలో ప్రధాని మోడీ

2లో



# నేడు బీహార్.. రేపు బెంగాల్

- బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
- జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎంఐఎం మాత్రమే
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి



హైదరాబాద్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత -మిగతా 2 లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్
# విజయభేరి
### 24,729 ఓట్లకుపైగా భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ
- ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాం
- రెండోస్థనంలో నిలిచిన మాగంటి సునీత
- డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన -మిగతా 2 లో

Jubilee Hills Bypoll

| PARTY | VOTES |
|---|---|
| CONG | 98988 |
| BRS | 74259 |
| BJP | 17061 |
| OTH | 0 |



# 17న కేబినేట్ భేటీ

- స్థానిక ఎన్నికలపై చర్చ

హైదరాబాద్, ఈ నెల 15వ తేదీ జరగాల్సిన కేబినెట్ సమావేశం 17వ తేదీకి వాయిదా పడింది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే కేబినెట్ సమావేశం మూడుసార్లు వాయిదా పడింది. ఈ నెల 7వ తేదీన కేబినెట్ సమావేశం ఉంటుందని ప్రకటించారు. కానీ కేబినెట్ మీటింగ్‌ను 12వ తేదీకి, మళ్లీ 15వ తేదీకి వాయిదా వేస్తూ వచ్చారు. సీఎం మాట్లాడుతూ.. 17వ తేదీన కేబినెట్ సమావేశం ఉంటుందని చెప్పారు. కేబినెట్‌లో స్థానిక సంస్థల ఎన్నికపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రులందరితో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు



# ఉద్యోగులకు కర్ణాటక సర్కార్ గుడ్ న్యూస్

- మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులు
- ఈ సెలవు పొందేందుకు ఉద్యోగినిలు ఎలాంటి మెడికల్ సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేదు.
- 18 నుంచి 52 ఏళ్ల వయస్సున్న మహిళలు ప్రతి నెలా ఒక రోజు నెలసరి సెలవు
- కర్నాటక ప్రభుత్వం ప్రకటన

బెంగళూరు, మహిళా ఉద్యోగులకు కర్ణాటక సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇక మీదట జీతంతో కూడిన నెలసరి సెలవు పొందే అవకాశం కల్పించింది. సంఘటిత రంగంలో ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు ఈ వెసులుబాటు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఫలితంగా, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న18 నుంచి 52 ఏళ్ల వయస్సున్న మహిళలు ప్రతి నెలా ఒక రోజు నెలసరి సెలవు తీసుకోవచ్చు. ఈ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్న దాదాపు 4 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరుతుంది. ఈ సెలవు పొందేందుకు ఉద్యోగినిలు ఎలాంటి మెడికల్ సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేదు. కాంట్రాక్ట్, జాబ్ తరహాతో సంబంధం లేకుండా తొలిసారి ప్రైవేట్ సెక్టార్ ఉద్యోగులకు కూడా నెలసరి సెలవు దక్కనుండటం విశేషం. అయితే, ఈ పరిధిలోకి రాని మహిళా ఉద్యోగుల సంఖ్య కూడా భారీగానే ఉంది. ఇంటిపని, రోజువారీ -మిగతా 2 లో

## బీహార్‌లో ఎన్డీఏ
# సునామీ
### 202 సీట్లు గెల్చుకున్న ఎన్డీఏ కూటమి

- ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

పాట్నా, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి -మిగతా 3 లో



# "నీలగిరి ఎక్స్ ప్రెస్" ఎఫెక్ట్ ఏసీబీ దాడులపై ప్రభుత్వం వివరణ

- ప్రజలు నేరుగా ఫిర్యాదు చేయాలంటూ రవాణా శాఖ పిలుపు
- "దళారి వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకుంటాం"
- ఇంటర్నల్ విజిలెన్స్ నిఘా పెంపు
- నీలగిరి ఎక్స్‌ప్రెస్ స్పెషల్ అప్డేట్







హైదరాబాద్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఏసీబీ దాడుల నుంచి వరంగల్ రేంజ్‌ను మినహాయించారన్న ఆరోపణలపై రవాణా శాఖ ఉన్నతాధికారులు అధికారికంగా స్పందించారు. నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్‌లో వచ్చిన అంశాలపై విభాగం వివరణ విడుదల చేసింది. వరంగల్ రేంజ్‌ను ఎవరూ కాపాడడం లేదని, ఏసీబీ చర్యలు పూర్తిగా దశలవారీ ప్రణాళిక ఆధారంగా కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టంచేశారు. రవాణా శాఖ ప్రధాన కార్యాలయం తెలిపిన ప్రకారం "వరంగల్ రేంజ్ కూడా ఏసీబీ రాడార్‌లోనే ఉంది. అక్కడి కార్యాలయాలపై దర్యాప్తు జరగకుండా అడ్డంకులు ఉన్నాయన్న ప్రచారం నిరాధారం" అని పేర్కొన్నారు.విభాగం వర్గాల సమాచారం ప్రకారం, వరంగల్ రేంజ్ కూడా ఇప్పటికే ఏసీబీ టార్గెట్ జాబితాలో చేరి ఉండగా, సంబంధిత డేటా సేకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**దళారి వ్యవస్థపై ప్రత్యేక పర్యవేక్షణ**

విభాగం తన ప్రకటనలో ఆర్టీఏ కార్యాలయాల్లో దళారి వ్యవస్థ వేళ్లూనుకున్నదన్న ఆరోపణలను అంగీకరిస్తూ స్పందించింది. దళారుల అడ్డగోలు తిరుగుడు గురించి వచ్చిన ఫిర్యాదులు ప్రభుత్వ దృష్టికి చేరాయని దీనిపై ప్రత్యేక ఇంటర్నల్ విజిలెన్స్ టీములు ఏర్పాటు చేశామని ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామని తెలియజేశారు. ఉద్యోగులు -దళారుల మధ్య సాయంత్రం జరిగే "సెటిల్‌మెంట్స్" వంటి అవినీతి లావాదేవీలపై త్వరలోనే కఠిన చర్యలు తప్పవని శాఖ స్పష్టం చేసింది.

**ప్రజలకు విజ్ఞప్తి**

రవాణా శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఆర్టీఏ కార్యాలయాల్లో అవినీతి ఎదురైతే ఏసీబీ హెల్ప్‌లైన్ లేదా విభాగ విజిలెన్స్ సెల్ కు వెంటనే ఫిర్యాదు చేయాలని, ఆన్లైన్ సేవలను వినియోగించి దళారుల సహాయం తీసుకోకుండా జాగ్రత్తపడాలని సూచించింది. నీలగిరి ఎక్స్‌ప్రెస్ వెలుగులోకి తీసుకొచ్చిన వరంగల్ రేంజ్ అవినీతి వ్యవహారంపై ఇప్పుడు ప్రభుత్వం కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అధికారుల స్పందనతో ఈ వ్యవహారం కొత్త దశలోకి ప్రవేశించింది. వరంగల్ రేంజ్‌పై ఏసీబీ చర్యలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్నది ప్రజల్లో ఆసక్తిగా మారింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. గోవర్ధన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీదేవి, నివేదిత, సులోచన, రామకృష్ణ, లింగమయ్య, వెంకటరమణ, పూజారి రమేశ్, సుజాత, సుమలత, పుణ్యవతి, రామేశ్వరి, అనిత, విజయ, సురేష్‌కుమార్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు బీహార్.. రేపు బెంగాల్

(మొదటి తరువాయి)



రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

# ఉద్యోగులకు కర్ణాటక సర్కార్ గుడ్ న్యూస్

(మొదటి తరువాయి)



కూలీలు, గిగ్‌వర్కర్లుగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారి సంఖ్య కర్ణాటకలో 60 లక్షలుగా ఉంటుందని అంచనా. అయితే, వీరికి ప్రస్తుత ఫలితం దక్కదు. అందుకోసమే, అసంఘటిత రంగానికి కూడా ఈ పాలసీని వర్తింపచేయాలని నిపుణులు కోరుతున్నారు. ÷ూగా, బిహార్, ఒడిశా వంటి రాష్ట్రాలు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే నెలకు రెండు రోజులపాటు నెలసరి సెలవులు ఇస్తున్నాయి. కేరళ తమ రాష్ట్రంలోని యూనివర్సిటీ, ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సిబ్బందికి మాత్రమే నెలసరి సెలవులు ఇస్తోంది.

## నితీశ్‌ని తప్పిస్తే మోదీ సర్కార్‌కే ముప్పు!..

### -బీహార్‌పై బీజేపీలో మల్లగుల్లాలు



**న్యూఢిల్లీ, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అతి పెద్ద పార్టీగా బీజేపీ అవతరించిన దరిమిలా రెండవ అతి పెద్ద పార్టీగా నిలిచిన జేడీయూ అధినేత నితీశ్ కుమార్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించవచ్చని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. అయితే అటువంటి సాహసానికి బీజేపీ ఒడిగట్టకపోవచ్చని జేడీయూకు చెందిన వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 240 స్థానాలకే పరిమితమై సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయిన బీజేపీ 12 సీట్లు గెలుచుకున్న జేడీయూ, 16 సీట్లు సాధించిన టీడీపీ ఆసరాతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. బీహార్‌లో సీఎం స్థానం నుంచి తప్పిస్తే తక్షణమే కేంద్రంలో జేడీయూ తన మద్దతును ఉపసంహరించుకోవడం ఖాయమని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అదే జరిగితే మోదీ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, బీజేపీ కూడా అంతటి సాహసాన్ని తలపెట్టకపోవచ్చని, నితీశ్‌ని కొనసాగించడం మినహా ఆ పార్టీకి వేరే గత్యంతరం లేదని వారు అంటున్నారు.

# విధ్వంస రాజకీయాలను నమ్ముకున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం
- బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు
- బీహార్ తరవాత ఇప్పుడు తమ దృష్టి ఇక బెంగాల్‌పైనే
- బిజెపి కార్యక్రమంలో విజయోత్సాహంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,- నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం ఉందని ప్రధానమంత్రి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ భాగస్వామ్యులు ఈ విషయాన్ని గ్రహించాలని హెచ్చరించారు. బిహార్‌లో ఎన్డీయే మూడింట రెండు వంతులకు పైగా సీట్లు గెలుచుకుని రికార్డు స్థాయి విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో ప్రధాని శుక్రవారం సాయంత్రం మాట్లాడారు.

కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌ను తప్పుపడుతోందని, తప్పుడు ఫిర్యాదులు చేస్తోందని, ఓట్ చోరీ వంటి నిరాధార అంశాలను లేవనెత్తుతూ ప్రజలను కులం, మతం పేరుతో విభజిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దేశం పట్ల సానుకూల విజన్ లేదన్నారు. అదొక ముస్లింలీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్ (ఎంఎంసీ)లా మారిందని చెప్పారు. కాంగ్రెస్ ఎజెండా మొత్తం ఈ అంశంపైనే నడుస్తోందని అన్నారు. ఈ కారణంగానే కాంగ్రెస్‌లో ఒక కొత్త బ్రాంచ్ ఆవిర్భవించబోతోందని, అది కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్ కంటే కూడా దారుణంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్‌పై ఆ పార్టీ మిత్రులు, మద్దతుదారుల్లో కూడా ఆలోచన మొదలైందని, కాంగ్రెస్ తనకు తాను మునగడంతో పాటు తమందరినీ ముంచేస్తుందనే ఆందోళనలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. బిహార్ ప్రజలు ఎన్డీయేకు ప్రచండ విజయం అందించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫిర్ ఏక్ బార్.. ఎన్డీయే సర్కార్ అంటూ నినదిస్తూ మరోసారి అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళులర్పించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో దిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ విజయం బిహార్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు తమలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. కొన్ని పార్టీలు 'ముస్లిం-యాదవ్-' అనే బుజ్జగింపు సూత్రాన్ని రూపొందించినప్పటికీ.. తమ అపూర్వ విజయాన్ని మహిళలు, యువత అనే కొత్త 'ఎంవై ' కలయిక సుస్థిరం చేసిందన్నారు. బిహార్‌లో విజయం కోసం అద్భుతంగా కృషిచేసిన ఎన్డీయే నేతలు, సీఎం నీతీశ్ కుమార్ నాయకత్వాన్ని ప్రధాని అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మరోసారి జంగల్ రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు. బిహార్ అసెంబ్లీ విజయం.. భారత ప్రజాస్వామ్య విజయం. గతంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటల వరకే పోలింగ్ జరిగేది. ఈసారి ఎలాంటి ఘర్షణలు జరగకుండా జరిగాయి. గతంలో 1500 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగేది.. కానీ ఈసారి ఒక్క చోట కూడా ఆ అవసరం రాలేదు. గంగానది బిహార్ నుంచి బెంగాల్‌కు ప్రవహిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయానికి బిహార్ విజయం మార్గం సుగమం చేసింది. బెంగాల్ నుంచి జంగల్ రాజ్‌ను తొలగిస్తాం. బిహార్ తన యువతకు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు అందించడం ద్వారా ప్రపంచానికి తన శక్తిని నిరూపించుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్న జీవి ఆ పార్టీ మిత్ర పక్షాలను హెచ్చరించాను. కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల విజన్ లేదు. అదొక 'ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌లా మారింది. ఛట్ పూజ గొప్ప సంప్రదాయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. విపక్షాలు బిహార్ ప్రజలను, ఛట్ సంప్రదాయాన్ని అవమానించాయని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ సభలో మోదీని నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సభలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

(మొదటి తరువాయి)

సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ల్గ÷ద్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్ అడ్డుతగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి.. నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆదేశించారు. మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

(మొదటి తరువాయి)

ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుఫున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది.వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సంపాదకీయం

# బీహార్ ఫలితాలు రాహుల్‌కు గట్టి గుణపాఠం!



బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడివిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకంచడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడంగమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు.

# బీహార్‌లో ఎన్డీఏ సునామీ

(మొదటి తరువాయి)



జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగఠ్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఎన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఎ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ఫ్లిప్‌కార్ట్‌కు నకిలీ కస్టమర్లు టోపీ..

## రూ.1.6 కోట్ల విలువైన 332 ఫోన్లు చోరీ



**తిరువనంతపురం నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఫ్లిప్‌కార్ట్‌ను నకిలీ కస్టమర్లు మోసగించారు. రూ.1.6 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్లు చోరీ చేశారు. ఈ మోసాన్ని గ్రహించిన ఫ్లిప్‌కార్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ ఏడాది ఆగస్ట్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య నకిలీ చిరునామాలు, వేర్వేరు మొబైల్ నంబర్ల నుంచి రూ. 1.61 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్లు ఫ్లిప్‌కార్ట్‌లో నిందితులు ఆర్డర్ చేశారు. ఖరీదైన ఆపిల్ ఐఫోన్, శామ్‌సంగ్ గెలాక్సీ, వివో, ఐక్యూవోవో మోడల్స్ ఇందులో ఉన్నాయి.కాగా, ఎర్నాకుళం జిల్లాలోని కంజూర్, కురుప్పంపడి, మెక్కడ్, మువట్టుపుళలోని ఫ్లిప్‌కార్ట్ డెలివరీ హబ్స్ నుంచి 332 మొబైల్ ఫోన్స్ డెలివరీ అయ్యాయి. కంజూర్ హబ్ నుంచి రూ. 18.14 లక్షల విలువైన 38 ఫోన్లు, కురుప్పంపడి హబ్ నుంచి రూ. 40.97 లక్షల విలువైన 87 ఫోన్లు, మెక్కడ్ హబ్ నుంచి రూ. 48.66 లక్షల విలువైన 101 ఫోన్లు, మువట్టుపుళ హబ్ నుంచి రూ. 53.41 లక్షల విలువైన 106 ఫోన్ ఆర్డర్లు వచ్చాయి. అయితే డెలివరీ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఆ మొబైల్ ఫోన్స్ అన్ని మాయమయ్యాయి.మరోవైపు ఫ్లిప్‌కార్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈ మోసాన్ని గ్రహించారు. రూ. 1.61 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్స్ మిస్సింగ్‌పై ఎర్నాకుళం రూరల్ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కంజూర్, కురుప్పంపడి, మెక్కడ్, మువట్టుపుళ ఫ్లిప్‌కార్ట్ హబ్‌లకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సిద్ధిక్ కే అలియార్, జాస్సిమ్ దిలీప్, హరిస్ పీఏ, మహిన్ నౌషాద్‌లపై పోలీసులు చీటింగ్, ఫోర్జరీ, ఐటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ మోసంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# ఒమర్ అబ్దుల్లాకు షాక్..

## ఆయన రాజీనామా చేసిన బుద్గామ్‌లో ఎన్సీ ఓటమి



**శ్రీనగర్: నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాకు షాక్ ఎదురైంది. గత ఏడాది ఆయన రాజీనామా చేసిన కంచుకోట బుద్గామ్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఓడిపోయింది. పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) అభ్యర్థి అగా సయ్యద్ ముంతాజీర్ ఈ స్థానాన్ని గెలుచుకున్నారు. గత ఏడాది జరిగిన జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కుటుంబానికి కంచుకోట అయిన గండేర్‌బాల్‌తోపాటు పార్టీ కంచుకోట బుద్గామ్‌లో ఒమర్ అబ్దుల్లా పోటీ చేశారు. రెండు స్థానాల్లో గెలుపొందడంతో బుద్గామ్ స్థానానికి రాజీనామా చేశారు.కాగా, నవంబర్ 11న బుద్గామ్‌తోపాటు నగ్రోటాకు ఉప ఎన్నికలు జరిగాయి. శుక్రవారం వెలువడిన ఫలితాలు సీఎం ఒమర్ అబ్దుల్లాకు షాక్ ఇచ్చాయి. మెహబుబా ముఫ్తీ నేతృత్వంలోని పీడీపీ అభ్యర్థి అగా సయ్యద్ ముంతాజీర్ బుద్గామ్‌లో విజయం సాధించారు. ఎన్సీ అభ్యర్థి అగా సయ్యద్ మహమూద్‌ను 4,478 ఓట్ల తేడాతో ఓడించారు. షియా ముస్లింల ప్రాబల్యం ఉన్న బుద్గాంలో ఎన్సీకి ఇదే తొలి పరాజయం. 1972లో ఎన్నికలు బహిష్కరించినప్పుడు తప్ప 1957 నుంచి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానంలో ఎన్సీ విజయం సాధించింది.మరోవైపు నగ్రోటా ఉప ఎన్నికలో కూడా ఎన్సీకి పరాజయం ఎదురైంది. బీజేపీ అభ్యర్థి దేవయాని రాణా 24,647 ఓట్ల ఆధిక్యంతో గెలిచింది. దివంగత తండ్రి స్థానాన్ని ఆమె నిలుపుకున్నది. జమ్మూ కశ్మీర్ నేషనల్ పాంథర్స్ పార్టీ అభ్యర్థి హర్ష్ దేవ్ సింగ్‌ను ఓడించింది. ఎన్సీ అభ్యర్థి షమీమ్ బేగం 10,872 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు.

# చిల్డ్రన్స్ డే సందర్భంగా శిశు మందిర్ లో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



**షాద్‌నగర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ సరస్వతి శిశు మందిర్ లో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా గవర్నమెంట్ స్కూల్స్ మరియు శిశు మందిర్ లలో జరుగుతున్న పంపిణీ కార్యక్రమంలో భాగంగా, షాద్‌నగర్ శిశు మందిర్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు గందె సురేష్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గందె సురేష్ మాట్లాడుతూ, బాలల దినోత్సవం సందర్భంగా శిశు మందిర్ లో నోట్‌బుక్స్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, శిశు మందిర్లు క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. శిశు మందిర్ అధ్యక్షులు దొంతు పాండురంగయ్య మాట్లాడుతూ, ఈ పంపిణీ శిశు మందిర్ లో జరగడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ శిశు మందిర్ లో డోర్స్ కోసం రూ. 8,000 విరాళం ప్రకటించగా, శిశు మందిర్ అధ్యక్షులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల మాజీ అధ్యక్షులు అన్మరి మురళి, సామాజిక కార్యకర్త నీల రవీందర్, మెంబర్షిప్ కమిటీ జిల్లా చైర్మన్ మలిపెద్ది శ్రీనివాస్, మండల కార్యదర్శి బండారు శంకర్, శిశు మందిర్ ఉపాధ్యక్షులు నాగిల్ల కిషోర్, శివ కరుణాకర్, గజవాడ యశ్వంత్ రాజ్, గడ్డం ఆంజనేయులు, ప్రధాన ఆచార్యులు వీరేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బాలల దినోత్సవం మరింత అర్థవంతంగా, ఆనందభరితంగా మారింది.

# గిరిజన నేతపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ దాడిని ఖండించిన బీజేవైఎం



**ఆమనగల్లు, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గిరిజన నేత డా. సోలంకి శ్రీనివాస్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చేసిన దాడిని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్ తీవ్రంగా ఖండించారు. ఒక చానెల్ చర్చా వేదిక ప్రత్యక్ష ప్రసారంలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనను ఆయన అత్యంత దుష్టమైనది, నిందనీయమైనది, క్రూరమైనదిగా అభివర్ణించారు. ఇది ఒక వ్యక్తిపై దాడి మాత్రమే కాకుండా గిరిజన సమాజ గౌరవంపై, ఆత్మగౌరవంపై చేసిన నేర ప్రయత్నమని రాథోడ్ పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధి పదవిని దుర్వినియోగం చేసుకుంటూ కుల అహంకారం ప్రదర్శిస్తూ గిరిజన నాయకుడిపై దౌర్జన్యానికి దిగడం తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రలో నల్ల అధ్యాయమని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి నేరప్రవర్తనకు క్షమాపణలకూ, రాజీ ప్రయత్నాలకూ అవకాశం లేదని స్పష్టం చేశారు. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ సహా సంబంధిత అన్ని కఠినమైన చట్టాల కింద కేసు నమోదు చేసి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనులపై దాడి జరిగితే అది ఏ పార్టీ చేసినా, తెలంగాణ బీజేవైఎం యువమోర్చా తగిన పోరాటానికి సిద్ధమవుతుందని రాథోడ్ హెచ్చరించారు. గిరిజన సమాజం భయపడాల్సిన అవసరం లేదని, అన్యాయం చేసిన వారు తప్పకుండా చట్టం ముందు నిలబడాల్సిందేనని ఆయన ధైర్యం కలిగించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన స్వయం పరిపాలన దినోత్సవం



**మంచాల, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ దండు మైలారం పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవంను ప్రత్యేకంగా జరుపుతూ పదవ తరగతి విద్యార్థులు ఒక్కరోజు పాటు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో బోధన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు తెలుగు, గణితం, విజ్ఞానం, సామాజికం వంటి పాఠాలను బోధించగా, మరికొందరు శారీరక విద్యా ఉపాధ్యాయులుగా మారి ఆటలు, క్రీడలు, యోగాసనాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన ఈ విశేష అనుభవాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా డి. విగ్నేష్ ప్రధానోపాధ్యాయుడిగా, ఎన్. భావన జిల్లా విద్యాధికారిగా, ఆర్. అశ్విని కలెక్టరుగా పాత్రలు పోషించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని మరింత అర్థవంతంగా తీర్చిదిద్దారు.

## మహిళా బ్లూ కోల్ట్స్ రాణిస్తున్న కరీంనగర్ పోలీసు కమీషనరేట్





**కరీంనగర్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లో బ్లూ కోల్ట్స్ విభాగంలో మహిళా పోలీసు కానిస్టేబుళ్లు పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. ప్రజలతో సత్సంబంధాలు పెంపొందిస్తూ, స్థానిక సమావేశాల ద్వారా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, ట్రాఫిక్ నియమాలు, మహిళల భద్రత, సోషల్ మీడియా మోసాలపై అవగాహన కల్పిస్తున్నారు. 2016లో ప్రారంభమైన బ్లూ కోల్ట్స్ సేవలు ప్రస్తుతం సంఘటన స్థలానికి సగటున 7 నిమిషాల్లో చేరుకుంటున్నాయి. గత సెప్టెంబర్ 26 నుండి మహిళా పోలీసులను ఈ విభాగంలో వినియోగిస్తున్నట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. పాయింట్ బుక్ చెకింగ్స్, రౌడీ షీటర్ల కదలికలపై ఆరా, గ్రామ పంచాయితీల వద్ద గోడపత్రికల ద్వారా ప్రజలకు సమాచారం అందించడం వంటి విధుల్లో మహిళా పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదనంగా, గుండెపోటు బాధితులకు ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్ విధానం పై మహిళా పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు సీపీ తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.

# ప్రజాప్రభుత్వానికి అండగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్.**



**దేవరకొండ నవంబర్ 14. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ పట్టణంలో స్థానికంగా ఉన్న కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై పూర్తి నమ్మకం తో ఉన్నారు అనేదానికి నిదర్శనం నేడు ప్రకటించిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు అని తెలిపారు. అదేవిదంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరో పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది అని దిమావ్యక్తం చేశారు. అదేవిదంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఇంచార్జి గా వ్యవరించిన రెహమాత్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు వేసిన ప్రజలకు,కాంగ్రెస్ కార్యకర్తలకు మరియు అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కష్టపడి పని చేసిన దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు వారికీ సంపూర్ణ సహకారం అందించిన రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అదేవిదంగా జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా పార్టీ శ్రేణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం చేసి, ఈ గెలుపులో భాగస్వామ్యం కల్పించిన నేనావత్ బాలు నాయక్ కి నియోజకవర్గం ప్రజల, నాయకుల తరుపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## మేడిపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిల్డ్రన్స్ డే వేడుకలు



**యాచారం , నవంబర్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవం యాచారం మండలం మేడిపల్లి అంగన్వాడీ కేంద్రం రాజ్యలక్ష్మి టీచర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. ప్రతీ సంవత్సరం నవంబర్ 14న చిల్డ్రన్ డే వేడుకలు నిర్వహిస్తున్నట్టు పాఠశాల టీచర్ రాజ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరలంటిన కాంగ్రెస్ సంబరాలు



**ఆమనగల్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్ యాదవ్ 25 వేల మెజారిటీతో ఘన విజయం సాధించడంతో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో అంబరలంటింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. విజయోత్సవంలో టపాసులు పేల్చి, రేవంత్ రెడ్డి నాయకత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ డ్యాన్సులు చేశారు. స్వీట్లు పంచుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఖలీల్, ఖాదర్ ఖాద్రి, విజయ, ఎంగిలి ప్రసాద్, బాబా, రాఘవేందర్, కుమార్ గౌడ్, మెకానిక్ బాబా, కాలే మల్లయ్య, శేఖర్ గౌడ్, వస్పుల శ్రీకాంత్, నాజర్, సురేష్ నాయక్, హరిలాల్, కొండల్ రెడ్డి, డిగ్రీ కృష్ణ, పత్తి నాయక్, రాజు, రవి, రఫీ, జగదీష్ కృష్ణ యాదవ్, గోపాల్, తయ్యబ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేక విద్యా భారతి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**ఆమనగల్లు, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** స్థానిక వివేక విద్యా భారతి పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఉత్సాహభరితంగా, ఆనందకరంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల వేషధారణలతో ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణను సందడిగా మార్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమూద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చారు. వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం ద్వారా వారిని ప్రోత్సహించారు. బాలల ఉత్సాహం, తల్లిదండ్రుల ఆనందం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం కలగలిపి పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవం మరింత అర్థవంతంగా, ఆహ్లాదకరంగా నిలిచింది.

## జూబ్లీహిల్స్ గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా



**కరీంనగర్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం వద్ద డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. ఇందిరా చౌక్, తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ ప్రజలకు మిఠాయిలు పంచారు. నేతలు మాట్లాడుతూ, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి ప్రజలు స్పందించి, కాంగ్రెస్ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, ఈ విజయంతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయ బావుటా ఎగురవేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో సందడిగా బాలల దినోత్సవం




**సూరారం, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ ఆవరణ చిన్నారుల ఆటపాటలతో, నవ్వులతో, రంగురంగుల వేషధారణలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారులపై నెహ్రూ అపారమైన ప్రేమను స్మరించుకుంటూ ఆయన జయంతిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. టెడ్డి బేర్ వేషధారణలో వచ్చిన విద్యార్థులు అందరి దృష్టిని ఆకర్షించగా, నృత్యాలు, పాటలు, ప్రసంగాలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు మరింత అందాన్ని చేకూర్చాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యం.వై. రాజేశ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి పిల్లలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇలాంటి సంబరాలు, సృజనాత్మక వేదికలు ఎంతో అవసరం. మా పాఠశాలలో చదువుతో పాటు విలువల్ని, ఆనందానుభూతిని పంచే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, విజ్ఞానంతో పాటు చిరునవ్వులు పంచిన ఈ వేడుక విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది.

# జూబ్లీహిల్స్ విజయం సందర్భంగా షాపూర్ నగర్‌లో కాంగ్రెస్ సంబరాలు



**షాపూర్ నగర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తా కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో అంబరలంటింది. కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్ట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, ఆనందోత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజాపాలనకు, సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని ఋజువు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయోత్సవాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

# కేరళలో కూరగాయల సాగు ఆదర్శం

- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి




**హైదరాబాద్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేరళ రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విధానం ఆదర్శప్రాయమని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పేర్కొన్నారు. పాలక్కాడ్ జిల్లాలోని వడవన్నూర్, ఎలెవంచెరి గ్రామాల్లో సాగుతున్న కూరగాయల తోటలను కమిషన్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌలు రైతుల విషయంలో కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానం ఆదర్శమని, తెలంగాణలో కూడా ఇలాంటి విధానాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇస్తూ, సాగు విస్తీర్ణం పెంచడానికి కృషి చేస్తున్నారని వివరించారు. కమిషన్ బృందం రైతులతో ముఖాముఖి మాట్లాడి, దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా మార్కెట్లలో అమ్ముకునే విధానం, సమూహ వ్యవసాయం, పారదర్శక మార్కెటింగ్ పద్ధతులను పరిశీలించింది. వివిఫ్పీసీకే ఆధ్వర్యంలోని యూనిట్లను సందర్శించి, రైతుల లావాదేవీలు, ధరల విధానం, సహకార వ్యవసాయ పద్ధతులపై వివరాలు తెలుసుకుంది. అదేవిధంగా కేరళ వ్యవసాయ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాగు విధానాలపై వివరణ ఇచ్చారు.

# కాంగ్రెస్ విజయం పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రకటన

**జూబ్లీహిల్స్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అపూర్వ విజయాన్ని కట్టబెట్టినందుకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఈ విజయానికి కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఘన విజయం సాధించిన అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అభినందించారు. ఇది చారిత్రాత్మక విజయం, చరిత్ర గుర్తుంచుకునే గెలుపు అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం, అబద్ధాలకు ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. రెండేళ్ల



ప్రజాపాలనకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి లభించిన ఆమోదమే ఈ విజయం అని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు కట్టిన పట్టం ఇదేనని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన తప్పులు, మోసాలను ప్రజలు మరచిపోలేదని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి రెండేళ్లు గడిచినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మరోసారి ప్రజలు వారిని తిరస్కరించారని వ్యాఖ్యానించారు. దోపిడి సొమ్ముతో సోషల్ మీడియాలో విచ్చలవిడిగా తప్పుడు ప్రచారం చేసినా, తెలంగాణ సమాజంలో బీఆర్ఎస్‌కు స్థానం లేదని ఈ ఎన్నికలు తేల్చాయని అన్నారు. రాజకీయాలు అంటే రాద్ధాంతం కాదు, సిద్ధాంతం అని గుర్తుచేస్తూ, గెలుపోటములు సహజమని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందని సూచించారు. లేకపోతే పార్టీ కనుమరుగవడం ఖాయమని హెచ్చరించారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా ఆల్ సెయింట్స్ హై స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం




**నాగర్‌కర్నూల్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆల్ సెయింట్స్ హై స్కూల్ ఆవరణలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉత్సాహభరితంగా జరిగాయి. విద్యార్థులు రంగురంగుల వేషధారణలతో, ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణను సందడిగా మార్చారు. ఫ్యాన్సీ డ్రెస్సు పోటీ, నృత్యాలు, చిత్రలేఖనం, క్రాఫ్ట్ పోటీలు, చిల్డ్రన్స్ డే ప్రసంగం వంటి విభిన్న కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షిజి రాయ్ మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. పిల్లల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం అని అన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. బాలల ఉత్సాహం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల ఆనందం కలగలిపి ఆల్ సెయింట్స్ హై స్కూల్‌లో బాలల దినోత్సవం చిరస్మరణీయంగా నిలిచింది.

# పండిత్ జవాహర్ లాల్ నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవ వేడుకలు



**దేవరకొండ నవంబర్ 14. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వనంలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు ఎన్ వి టిసభ్యులతో కలిసి జవహర్ లాల్ నెహ్రు పటానికి విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహనీయులను మరవరాదని, జవాహర్ లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు. పండిత్‌జీ గా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, కే.పంతులాల్, బత్తుల అమర్ రాపోలు నిరంజన్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, రాజకుమార్ రెడ్డి, శేఖర్, మహేందర్, వంగూరు వెంకటేశ్వర్లు, నరసింహ, నాగరాజు, గోపి ,కిషన్, సవారి, ప్రసాద్, సురేష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టేం గ్రామంలో కొత్త పాఠశాల భవన ప్రారంభోత్సవం

**బిజినపల్లి, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బిజినపల్లి మండలం వట్టేం గ్రామంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో నిర్మితమైన కొత్త ప్రభుత్వ పాఠశాల భవనాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థుల కోసం అత్యాధునిక వసతులతో నిర్మించిన ఈ పాఠశాల అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామ అభ్యున్నతికి మరిన్ని సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ తరాలకు ఉత్తమ విద్య అందించేందుకు గ్రామాల్లో విద్యా వసతుల అభివృద్ధి అత్యంత అవసరమని, పిల్లల భవిష్యత్తు వెలుగొందించడానికి మౌలిక సదుపాయాలతో



కూడిన ఈ పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కూచుకుళ్ళ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు గ్రీన్ బోర్డులు అందించగా, గ్రామ అభివృద్ధి విద్యాభివృద్ధి పట్ల తమ కృతనిశ్చయం కొనసాగుతుందని, మరిన్ని అభివృద్ధి పనులకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల నిర్మాణానికి సహకరించిన అరబిందో ఫార్మా ఫౌండేషన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్వతంత్ర భారత రూపశిల్పి, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, తిరుపతయ్య, ఎంఆర్వో, ఎంఈవో, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. అధికారులు త్వరలో పాఠశాల పరిసరాల్లో విద్యార్థులకు మరిన్ని అదనపు సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

# హరిత విప్లవ సృష్టికర్త జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

**కరీంనగర్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయం, సవరన్ స్ట్రీట్ నెహ్రూ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, నెహ్రూ పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, హరిత విప్లవం ద్వారా పేదలకు అన్నం పెట్టి అన్నదాతగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను




నెరవేర్చేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పులి ఆంజనేయులు గౌడ్, వెన్నం రజిత రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జమాలుద్దీన్ వంగల విద్యాసాగర్, అబ్దుల్ భారీ, కుంభాల రాజకుమార్, బషీరుద్దీన్, షబానా మహమ్మద్, మాదాసు శ్రీనివాస్, శిల్ప, స్వప్న శ్రీ, నెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే

**మానకొండూర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని మండలాల వారీగా పరిశీలిస్తూ, జరుగుతున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం అధికారుల బాధ్యతేనని స్పష్టం చేశారు. గ్రేడింగ్ పూర్తయిన ఇళ్లను వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. పనుల నాణ్యతపై



ప్రత్యేక దృష్టి సారించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాల దశల ప్రకారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయాలని, సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు టి. నరేందర్ (గన్నేరువరం), ఎం.ఏ. ఫారుఖ్ (ఇల్లంతకుంట), కె. శ్రీకాంత్ (బెజ్జంకి), ఎంపీడీలు వరలక్ష్మి, ఎన్.ఆర్. మల్హోత్ర, ఏ. శ్రీనివాస్, కె. ప్రవీణ్, వై. శశికళ, మానకొండూర్ –శంకరపట్నం మండలాల డెప్యూటీ తహసీల్దార్లు ఎం. సమ్మయ్య, కె. పార్థసారథి, గృహనిర్మాణ సంస్థ సిద్దిపేట జిల్లా పీడీ టి. శ్రీనివాస్, డిప్యూటీ ఈఈలు శంకర్, కె. ముజాఫరుద్దీన్, ఎం. రవళి, పి. శ్రీజా, డి. మహేశ్, కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి వరం

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 70 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 35 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, "పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంలాంటివి. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారంగా మారిన పరిస్థితుల్లో ఈ పథకాల ద్వారా అందించే సాయం ఎంతో మేలుచేస్తుంది. అలాగే ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎంఆర్ఎఫ్



ద్వారా చేయూతనందిస్తున్నాం" అని తెలిపారు. నిరుపేదలను ఆదుకోవడమే ఈ పథకాల ఉద్దేశమని, లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మానకొండూర్ తహసీల్దార్, డెప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో వరలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మత్రి ఓదెలు యాదవ్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, ఆర్. తిరుపతి, తాళ్లపల్లి నరేశ్, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, బోళ్ల మురళీధర్, కనకం కుమార్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, రాకేష్, సహదేవ్, దూలం దేవేంద్ర, రొంటాల లక్ష్మారెడ్డి, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, శ్రీనివాస్ గౌడ్, చెలికాని సదయ్య, మీస సత్యనారాయణ, వరహాల చారి, బుర్ర శ్రీకాంత్, ఎన్. బాపురావు, గుజ్జె ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన

**మానకొండూర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న 50 పడకల ఆస్పత్రి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. శిలాఫలకం ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఆరు పడకల స్థాయిని 50 పడకలకు పెంచేందుకు చేసిన కృషి ఫలితంగానే రూ.17.50 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. నిర్దేశిత గడువులో ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ప్రభుత్వ వైద్యాన్ని గ్రామీణులకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ఆరోగ్య



కేంద్రాల్లో మౌలిక వసతులను కూడా మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రాజగోపాల్, టీజీఎమ్మెస్ ఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీర్ విశ్వప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సల్మాన్, ఎంపీడీవో వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఉప తహసీల్దార్ సమ్మయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మత్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రేమిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, ఆర్. తిరుపతి, తాళ్లపల్లి నరేశ్, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, బోళ్ల మురళీధర్, కనకం కుమార్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, రాకేష్, సహదేవ్, దూలం దేవేంద్ర, రొంటాల లక్ష్మారెడ్డి, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, శ్రీనివాస్ గౌడ్, చెలికాని సదయ్య, మీస సత్యనారాయణ, వరహాల చారి, బుర్ర శ్రీకాంత్, ఎన్. బాపురావు, గుజ్జె ప్రభాకర్, మహేందర్, బుర్ర చంద్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మధుమేహ దినోత్సవం

**కల్వకుర్తి, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో నవంబర్ 14న



ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లయన్స్ క్లబ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో డయాబెటిక్ అవగాహన ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ డిస్టిక్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే శారీరక శ్రమ, వ్యాయామం, వాకింగ్ తప్పనిసరి అని సూచించారు. నేటి ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు డయాబెటిస్ వ్యాప్తికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. డయాబెటిస్ వచ్చినవారు ఆందోళన చెందకుండా ఆహార నియంత్రణ, ప్రతిరోజూ వ్యాయామం, 6 –8 గంటల నిద్ర తప్పనిసరిగా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి లయన్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్‌లో 45 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించగా, ఈ సేవను లయన్ సంపత్ కుమార్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీధర్, గోవర్ధన్ రెడ్డి, మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు, వైద్యులు దామోదర్ రెడ్డి, శివరాం, కార్యదర్శి కల్మచర్ల గోపాల్, చేయూత ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే కాకుండా, జీవనశైలి మార్పులు ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చనే స్పష్టమైన సందేశం చేరింది.

## క్రీడా పోటీలకు జూపల్లి భాస్కరరావు ఆర్థిక సాయం



**కల్వకుర్తి, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న అత్యాపత్య క్రీడా పోటీలకు వెల్దండ మండల సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు వ్యక్తిగతంగా 50 వేల నగదు సాయం అందజేశారు. శుక్రవారం నిర్వాహకులకు ఈ సహాయాన్ని అందజేసి, క్రీడాకారులను ప్రోత్సహించడమే తన ఉద్దేశమని తెలిపారు. ఈనెల 14, 15 తేదీలలో ఎనిమిది రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. పోటీల నిర్వహణకు తోడ్పడుతూ, క్రీడా అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని జూపల్లి భాస్కరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు సూర్య ప్రకాష్ రావు, భావండ్ల మధు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చాచా నెహ్రూ పిల్లలం

బాలలం మేం బాలలం
ఆ నింగిలోని తారలం
//బాలలం//
బాలలం మేం బాలలం
కల్మషము లేని పిల్లలం
//బాలలం//
బాలలం మేం బాలలం
ఏకరూపు దుస్తులం
//బాలలం//
బాలలం మేం బాలలం
ఆటపాటల దోస్తులం
//బాలలం//
బాలలం మేం బాలలం
చదువు నేర్చే శిష్యులం
//బాలలం//
బాలలం మేం బాలలం
గురువు జాడ నడిసెటోళ్ళం
//బాలలం//
బాలలం మేం బాలలం
కులమతము లేని పిల్లలం
//బాలలం//
బాలలం మేం బాలలం
భువిలో వెలసిన దేవులం
//బాలలం//
బాలలం మేం బాలలం
ఆ మల్లెతీగల మొగ్గలం
//బాలలం//
బాలలం మేం బాలలం
పూదోటలో పువ్వులం
//బాలలం//
బాలలం మేం బాలలం
సరసు లోని కలువులం
//బాలలం//
బాలలం మేం బాలలం
చలిచీమలోలే చేతనం
//బాలలం//
బాలలం మేం బాలలం
చైతన్య గీతిక కాకులం
//బాలలం//
బాలలం మేం బాలలం
గంతులేసెడి జింకలం
//బాలలం//
బాలలం మేం బాలలం
శాంతిగోరు పావురాలం
//బాలలం//
బాలలం మేం బాలలం
చాచా నెహ్రూ పిల్లలం
//బాలలం//
బాలలం మేం బాలలం
మూడు రంగుల జెండలం
//బాలాలం//
బాలలం మేం బాలలం
రేపటి భావిభారత పౌరలం

డా"జోగు కృష్ణయ్య
రంగారెడ్డి జిల్లా



# ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి మరియు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవం




**మంచాల, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కళాశాల గ్రంథాలయ సమాచార కేంద్రం, కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో నవంబర్ 14న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలతో పాటు 58వ భారత జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ, నిత్యం చదవడం అలవాటు చేసుకుంటే వ్యక్తిత్వ వికాసం సాధ్యమని, ఈరోజు పాఠకులే రేపటి నాయకులవుతారని పేర్కొన్నారు.కార్యక్రమంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పుస్తక ప్రదర్శనను ప్రిన్సిపల్, అధ్యాపకులు ప్రారంభించగా విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. ఈ ప్రదర్శనలో నెహ్రూ జీవిత చరిత్ర, భారత రాజ్యాంగం, తెలుగు అకాడమీ గ్రంథాలు, పీజీ ప్రవేశ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అంతర్జాతీయ క్విజ్ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్, క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ ఆన్లైన్ క్విజ్‌లో ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని గూగుల్ ఫామ్ ద్వారా సమాధానాలు పంపితే సర్టిఫికెట్ ఈమెయిల్ ద్వారా అందుతుందని కళాశాల గ్రంథపాలకుడు డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ మధు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సంబురాలు



**మానకొండూర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో మానకొండూర్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబురాలు జరుపుకున్నారు. ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్లు పంచి, కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే స్వయంగా స్టెప్పులు వేసి కార్యకర్తలను మరింత ఉత్సాహపరిచారు. అల్గునూర్ చౌరస్తాలో కూడా కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి సంబురాలు జరుపుకోగా, ప్రజలకు, వాహనదారులకు మిఠాయిలు పంచారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని కార్యకర్తలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. మానకొండూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి, విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్. తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, ఆర్. తిరుపతి, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, బోళ్ల మురళీధర్, కనకం కుమార్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, రాకేష్, సహదేవ్, దూలం దేవేంద్ర, రొంటాల లక్ష్మారెడ్డి, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, వరహాల చారి, బుర్ర శ్రీకాంత్, ఎన్. బాపురావు, గుజ్జ ప్రభాకర్, మహేందర్, బుర్ర చంద్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ నివారణకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కలెక్టర్: ఇలా త్రిపాఠి



**నల్లగొండ, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమావేశమై ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాలలో సంభవించిన ర్యాగింగ్ సంఘటనలపై చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె.సత్యనారాయణ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపల్ ఆర్ రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త సురేస్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటింటెంట్ అరుణకుమారి, విద్యార్థి సంఘాల ప్రతినిధులు,హాజరయ్యారు.

## నవీన్ యాదవ్ విజయం

**- కాంగ్రెస్‌కు తిరుగులేదు**



**కరీంనగర్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ అడ్డాగా మారిందని, ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతోనే పట్టం కట్టారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని అన్నారు.బీఆర్ఎస్ నేతల విషప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టి గుణపాఠం చెప్పారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు పునరావృతం అవుతాయని, ఇక రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగులేదని రాజేందర్ రావు స్పష్టం చేశారు.

## గోదావరిఖని మైసమ్మ గుడుల పునర్నిర్మాణం

**- అభివృద్ధి పనులకు శ్రీకారం**



**గోదావరిఖని, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** గోదావరిఖనిలో కూల్చివేయబడిన మైసమ్మ గుడులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తన సొంత ఖర్చుతో పునర్నిర్మించారు. పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని శుభారంభం చేశారు. స్థానికులు ఎమ్మెల్యే అంకితభావాన్ని ప్రశంసించారు.జనగామలో రూ.45 లక్షలతో బీటీ రోడ్ పనులు ప్రారంభించిన రాజ్ ఠాకూర్, త్వరలో రూ.3 కోట్లతో రోడ్డు వెడల్పు, యూజీడీ పనులు చేపడతామని తెలిపారు. “ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి చేయడమే నా ధ్యేయం” అని స్పష్టం చేశారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ఆర్టీసీ డ్రైవర్ దిలీప్



**తిమ్మాపూర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ దిలీప్ మానవతా సేవలో ఆదర్శంగా నిలుస్తున్నారు. మానకొండూర్ గ్రామానికి చెందిన ఓ గర్భిణీ మహిళ ఆపరేషన్ కోసం అత్యవసరంగా ఓ ప్లస్ రక్తం అవసరమైన సమయంలో ఆయన ముందుకు వచ్చి సహాయం చేశారు.ఇది ఆయన చేసిన 41వ రక్తదానం. తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సహాయం చేస్తూ దిలీప్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.స్థానికులు, సహచరులు ఆయన సేవా భావాన్ని ప్రశంసిస్తూ, “రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి, నేత్రదానం చేయండి మరల జన్మించండి” అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

## అభివృద్ధి, సంక్షేమాలకు ఆశీర్వచనం - నడికుడ శివ



**మహేశ్వరం, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అద్భుత విజయాన్ని సాధించడంపై మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షుడు నడికుడ శివ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని, చివరికి అభివృద్ధి –సంక్షేమమే గెలిచిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం ఫలించి, కార్యకర్తల కృషి, పట్టుదలతో ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ గెలుపుతో బిఆర్ఎస్ శ్రేణులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఈ విజయం సమిష్టి కృషి ఫలితమని, ఇందులో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు, ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ నడికుడ శివ అభివృద్ధి, సంక్షేమాల పథకాలకు ఇది ఆశీర్వచనమని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఓటర్ల చరిత్రాత్మక తీర్పు

**- సిహెచ్ యాదయ్య**



**మహేశ్వరం, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంపై మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య హర్షం వ్యక్తం చేశారు. తుక్కుగూడలో మాట్లాడుతూ, ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, ఇది కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు మద్దతు తెలిపారని, నవీన్ యాదవ్ గెలుపుతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ నాయకత్వంలో ప్రజల అవసరాలు తీరుతాయని, నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుతుందని యాదయ్య అన్నారు. ఈ విజయానికి మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్ కృషి ప్రత్యేకమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని యాదయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

## చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగాముందుకు సాగాలి

**-జిల్లా కలెక్టర్ :ఇలా త్రిపాఠి**




**నల్లగొండ, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, చిన్న వయసులోనే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలన్నారు. రోజుకు నిర్దిష్ట సమయం చదువుకు కేటాయించాలని,సోషల్ మీడియా మొబైల్ ఫోన్ ఇంస్టాగ్రామ్ ల వినియోగాన్ని పరిమితం చేయాలని, పుస్తక పఠనం ద్వారా నైపుణ్యాభివృద్ధి ఉన్నత లక్ష్యాలు నిర్ణయించి వాటిని సాధించే దిశగా ప్రతిరోజు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే తక్కువ కాదని, భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని అన్నారు. చదువుకుంటే డాక్టర్లు, కలెక్టర్లుగా, తయారు కావచ్చని, మనసులో ఏది బలంగా అనుకుంటే ఆ విధంగా తయారవ్వవచ్చని అన్నారు.

# అంగన్వాడీ లో ఘనంగా బాలల దినోత్సవం



**నల్లగొండ, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఐసిడిఎస్ సి డిపి ఓ నిర్మల ఆధ్వర్యంలో రహమత్ నగర్ లోని అంగన్వాడి పాఠశాల లో బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని శిశు విక్రయాలు, బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని అన్నారు. ఇటువంటి సంఘటనల వల్ల ఆడపిల్లలపై వివక్షత ఏర్పడుతుందని ఆడపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. వాటిని ఆపాలంటే విద్యార్థులకు విద్యార్థి దశలోనే అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ఆడపిల్లల అమ్మడం శిశు విక్రయాలపై బాల్య వివాహాలపై ప్రతి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విద్యార్థులకు తెలియజేశారు. ఏ ప్రాంతంలోనైనా శిశు విక్రయాలు కానీ అక్రమంగా దత్తత తీసుకున్న వారికి మూడు నుంచి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని ఆడపిల్లలకు ఆపద వస్తే చైల్డ్ హెల్ప్ హెల్ప్ లైన్ నెంబర్ 10 98 సంప్రదించాలని అన్నారు. మహిళ బాలల రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జయమ్మ, టీచర్లు జ్యోతి, కవిత, తల్లులు పాల్గొన్నారు.

# బీహార్ విజయం పై ఎలిగేడులో బిజెపి సంబరాలు



**ఎలిగేడు, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో ఎలిగేడు మండలంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సీట్లు పంచుకుని, టపాసులు పేల్చి విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు గాద రంజిత్ రెడ్డి, నాయకులు అడ్డగుంట తిరుపతి గౌడ్, కోడూరు శ్రీనివాస్, గడ్డం సతీష్ రెడ్డి, మల్లారపు అంజయ్య, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆసంపల్లి రవీందర్, రాయపాక మనోహర్, కీర్తి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముద్విన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**



**కడ్తాల్, నవంబర్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
మండలంలోని ముద్విన్ సింగల్ విండో సబ్ కౌంటర్ వద్ద ఆమనగల్ సింగల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించనున్నట్లు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఉదయం 10 గంటలకు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, సింగల్ విండో వైస్ చైర్మన్ డీ, సత్యం, సింగల్ విండో డైరెక్టర్లతో కలిసి ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని వరికి క్వింటాలుకు మద్దతు ధర రూ. 2369 పైసలు మరియు సన్న రకం వడ్లకు రూ. 5, వందల బోనస్ ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక, మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వ్యవసాయ అధికారులు సరియగు సమయానికి హాజరు కావాలని గంప వెంకటేష్ గుప్తా కోరారు. ఈ సమావేశంలో సింగల్ విండో వైస్ చైర్మన్ డి. సత్యం, సింగల్ విండో సీఈఓ గోరటి దేవేందర్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**పిల్లలే దేశ భవిష్యత్తుకు నిజమైన నిర్మాతలు ప్రిన్సిపాల్ ఏ అపర్ణ**





**నల్లగొండ ,నవంబర్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తిప్పర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ప్రిన్సిపాల్ ఏ అపర్ణ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న దేశవ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. పిల్లల పట్ల అపారమైన ప్రేమను చూపించిన నెహ్రూను అంతా 'చాచా నెహ్రూ' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. పిల్లలే దేశ భవిష్యత్తుకు నిజమైన నిర్మాతలని ఆయన బలంగా విశ్వసించారు. ఈ రోజు కేవలం వేడుక మాత్రమే కాదు, బాలల సంక్షేమం, విద్య, హక్కుల ప్రాముఖ్యతను జాతీయ స్థాయిలో గుర్తుచేసే ఒక సందర్భం అని తెలిపారు పాఠశాలలు, విద్యా సంస్థలు విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు, వినోదాత్మక కార్యకలాపాలు, సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహిస్తాయి. ప్రతి బిడ్డకు సరైన సంరక్షణ, అవకాశాలు కల్పించేందుకు మనం కట్టుబడి ఉన్నామని ఈ రోజున మరోసారి దృఢంగా చెప్పుకోవాలి. వారు వారి పూర్తి సామర్థ్యాన్ని గుర్తించేలా, జీవితంలో ఎదగడానికి వీలుగా తోడ్పాటు అందించాలి. శక్తివంతమైన యువ తరంగం కోసం నెహ్రూ పెంపొందించిన శాశ్వత దృష్టిని ఈ దినోత్సవం మరోసారి గుర్తుచేస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో అలరించాయి అదేవిధంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ విజయంతో కడ్తాల్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**కడ్తాల్, నవంబర్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో వచ్చిన భారీ మెజారిటీ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ విజయం కేవలం ఒక నియోజకవర్గానికి మాత్రమే కాదు, మొత్తం తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారన్న స్పష్టమైన సంకేతమని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడానికి పార్టీ కట్టుబడి ఉందన్నారు. అలాగే నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపిందని, ఈ విజయంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నాయకులు యాదయ్య, మలే మల్లేష్, జహంగీర్ అలీ, సత్యం యాదవ్, జాంగిర్ బాబా, శంకర్, అశోక్, శివ, జంగయ్య, మోత్యానాయక్, లకుపతి, హీరో సింగ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, మండల అధ్యక్షుడు బోస్ రవి, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, రాజేందర్ గౌడ్, రామకృష్ణ, హరి, రమేష్, భరత్ యాదవ్, శ్రీకాంత్, మల్లేష్, తులసిరామ్, సురేష్, నరేష్, లతీఫ్, శ్రీను, ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రధానమంత్రిగా నెహ్రూ చేసిన సేవలను మరువలేనిది

**-చిన్నారుల విద్యాభివృద్ధి, రక్షణ, సామాజిక చైతన్యం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత**
**-ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ**
**- వైస్ చైర్మన్ - గూడూరు భాస్కర్ రెడ్డి**



**కడ్తాల్, నవంబర్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతిని పురస్కరించుకొని కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులతో కలిసి బాలల దినోత్సవాని జరుపుకున్నారు. చిన్నారులకు స్వీట్లు పంచి, నెహ్రూ బాలల పట్ల ప్రేమ, విద్య ప్రాముఖ్యత, భారత భవిష్యత్తు నిర్మాణంలో పిల్లల పాత్ర గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ నిర్మాణానికి, బాలల భవిష్యత్తుకు పునాది వేసిన మహానేత నెహ్రూ గారు దేశానికి అమూల్యమైన సేవలు అందించారనీ తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ రాజ్యాన్ని నిజాం పాలన నుండి విముక్తి చేసి స్వతంత్ర భారతదేశంలో విలీనం చేయడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రలో నెహ్రూ దూరదృష్టి కీలకమైందని గుర్తుచేశారు. పండిట్ నెహ్రూ కలలు కట్టిన శాంతి, సామరస్యం, విద్యా విలువలు, ప్రజాస్వామ్య భావజాలం నేటి తరానికి దారిదీపాలని. చిన్నారుల విద్యాభివృద్ధి, రక్షణ, సామాజిక చైతన్యం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు బాలరాజు, సేవా లాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతి నాయక్, నాయకులు రామకృష్ణ, నరేష్ జాదవ్, శ్రీకాంత్, రమేష్, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం ఐకెపి కేంద్రాలు బోనస్ పంపిణీ





దామరచర్ల, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
దామరచర్ల మండలం కెజెఆర్ కాలనీ గ్రామపంచాయతీలో ఐకెపి కేంద్రాన్ని అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువనేత దనవత్ సిద్దు నాయక్ మాట్లాడుతూ, గతంలో రైతులకు ఇబ్బందులు కలిగించిన కెసిఆర్ ప్రభుత్వం రుణమాఫీ వడ్డీలకు సరిపడని పరిస్థితి సృష్టించిందని, అయితే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. రైతులు ఎక్కడికీ వెళ్లకుండా, నేరుగా వారి పొలాల్లోనే ఐకెపి కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని, అదనంగా ప్రతి రైతుకు 500 రూపాయల బోనస్ ప్రకటించి 48 గంటల్లోనే డబ్బులు ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం" అని సిద్దు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్, డి. పిక్య నాయక్, డి. రవి నాయక్, డి. హనుము నాయక్, మోహన్ నాయక్, జానియా నాయక్, దీప్ల నాయక్, బాలు నాయక్, మేశ్య నాయక్‌తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో గంజాయి వ్యతిరేక మానవహారం



**జగద్గిరిగుట్ట, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
:జగద్గిరిగుట్ట బస్టాప్ వద్ద నవంబర్ 14న మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అఖిలపక్ష నాయకులు, బస్తీ కమిటీలు, విద్యార్థుల ఆధ్వర్యంలో మానవహారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుట్ట సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ రెడ్డి హాజరై, ప్రజల సహకారంతో గంజాయిని నిర్మూలించేందుకు కృషి చేస్తామని తెలిపారు.గంజాయి ఆరోగ్యాన్ని పాడు చేయడమే కాకుండా సమాజంలో అశాంతిని కలిగిస్తుందని, ముఖ్యంగా విద్యార్థులు, యువకులు ఒత్తిడి, పని భారం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం, చదువు లోపం వంటివి కారణాల వల్ల దీనికి అలవాటు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఒత్తిడిని తట్టుకునే శక్తి పెరుగుతుందని, గంజాయి వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం పెంచుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్, కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్, జనసేన అధ్యక్షుడు సతీష్, టీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సాజిద్, సోషల్ వర్కర్ చికిలే మధుబాబు, హెల్పింగ్ హార్ట్స్ విజయ్, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, త్రివేణి, సరిత, ఇంద్ర, జయతో పాటు వివిధ బస్తీల నాయకులు, యువజన నాయకులు, క్యాబ్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ విజయం

**-దుండిగల్‌లో కాంగ్రెస్ సంబరాలు**



**దుండిగల్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలో గండి మైసమ్మ చౌరస్తా ఉత్సాహభరితంగా మారింది. యువ కాంగ్రెస్ నాయకుడు బొంగు నూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, ప్రజలకు మిఠాయిలు పంచి ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ విజయోత్సవాల్లో మున్సిపాలిటీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాధు యాదవ్, సర్పంచుల పోరం మాజీ అధ్యక్షుడు కావలి గణేష్, ఆకుల ప్రేమ్ కుమార్, ముత్యం రెడ్డి, రచ్చ నాయక్, మైనార్టీ అధ్యక్షులు అక్బర్ భాయ్, కాజా భాయ్, గజేంద్ర, మల్లేష్ యాదవ్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చెట్లతో నిండిపోయిన చెరువు కట్ట -రైతుల ఆవేదన



**తెలకపల్లి, నవంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలకపల్లి మండలంలోని పెద్ద చెరువు కట్ట ఇరువైపులా కంప చెట్లు విస్తరించి పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి పూట ఆ మార్గంలో వెళ్లేటప్పుడు చెట్లు ముఖానికి తగలడంతో ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మాత్రం మారడం లేదు" అంటూ స్థానికులు వేదన వ్యక్తం చేశారు. చెరువు కట్ట ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి, రైతుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నైతిక విజయం బీఆర్ఎస్ దే : రవీందర్ యాదవ్




**శేరిలింగంపల్లి, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన విధానంపై శేరిలింగంపల్లి యువ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, రౌడీయిజం, అక్రమాలతో జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రజలను బెదిరించి ఓట్లు వేయించుకున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మండిపడ్డారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ గెలుపు అసలు గెలుపు కాదని, నైతికంగా బీఆర్ఎస్ పార్టీదే విజయం అని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో మరింతగా ప్రజల్లోకి వెళ్తామని, కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై ప్రజా పోరాటాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారుల కన్నీళ్లను తుడిచిన కార్తీక్ రెడ్డి





**చేవెళ్ల, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలు భవానీ, శివలీల ఒంటరిగా మిగిలారు.ఈ ఘటన వివరాలు "చేవెళ్ల న్యూస్" వాట్సాప్ గ్రూపులో చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలచివేసింది. విషయం తెలుసుకున్న కార్తీక్ రెడ్డి, వారి చదువు, సంరక్షణ కోసం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించారు.ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజలతో పాటు గ్రూప్ సభ్యుల ప్రశంసలను పొందింది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శమని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తు కోసం మరింత మంది ముందుకు రావాలని "చేవెళ్ల న్యూస్" గ్రూప్ తరఫున పిలుపునిచ్చారు. అదే సమయంలో కార్తీక్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నవీన్ విజయంతో కాంగ్రెస్ సంబరాలు



**తుక్కుగూడ, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని కిచ్చన్న కార్యాలయం వద్ద సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యకర్తలు, నాయకులు కలిసి బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టిపిసిసి సభ్యుడు, సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు అని స్పష్టం చేశారు. ప్రజలు ఈ పథకాలపై విశ్వాసం ఉంచి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీ కలిసి చేసిన కుట్రలను ఓటర్లు తిప్పికొట్టి అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసిన ప్రజలు పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ శకం కొనసాగుతుందని భాస్కర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు తో అబ్దుల్లాపూర్ మెట్ లో సంబరాలు



**అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల మెజారిటీతో విజయం సాధించడంపై అబ్దుల్లాపూర్ మెట్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అనాజ్ పూర్ గ్రామ పంచాయితీ వద్ద ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చి, ప్రజలకు మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు రేవంత్ రెడ్డి పాలనకు సరైన తీర్పు ఇచ్చారని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, బీజేపీపై ప్రజలు విశ్వాసం చూపడం లేదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అమలవుతున్నందున ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నారని, రాబోయే పదేళ్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు.

# బాలల దినోత్సవం కాదుబాలల భవిష్యత్తు దినం

**-ప్రధానోపాధ్యాయులు జి. రామకృష్ణారెడ్డి**




**వనపర్తి, నవంబర్ 14: ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
నెహ్రూ జయంతి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని తపస్విని కిడ్స్ ప్లే స్కూల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.
పాఠశాలలో నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారులు కేక్ కట్ చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, "బాలల దినోత్సవం ఒక పండుగ మాత్రమే కాదు అది బాలల భవిష్యత్తును గుర్తుచేసే ప్రత్యేక రోజు" అని పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు మరింత సమగ్ర ప్రణాళికలతో ముందుకు రావాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ప్రస్తుత కాలంలో ఫ్యాషన్, అవాంఛనీయ అలవాట్లు పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, అంతకంటే ప్రమాదకరంగా పాఠశాలలవరకు గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారులు చేరుకున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థలు విఫలమవుతున్నాయని, వీటిని అడ్డుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.
"దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉంది" అని ఆయన అందరిని మరొక్కసారి చైతన్యపరిచారు. ఈ కార్యక్రమం యాజమాన్య సభ్యులు రామ్ రెడ్డి, ఉపాధ్యాయునిలు వరలక్ష్మి, స్వప్న, భాస్కర్,కాసింభి, తదితరులున్నారు.

# జూబ్లీహిల్స్ విజయం ప్రజల తీర్పు: సమత ప్రకాష్




**తుక్కుగూడ, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలు ముందుగానే కాంగ్రెస్ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని, చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు చేసిన విమర్శలకు ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి, కార్యకర్తల పట్టుదల కలిసి ఈ విజయాన్ని సాధించాయని, ఇది సమిష్టి విజయం అని సమత ప్రకాష్ స్పష్టం చేశారు.



బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశం కాపాడిన మహానుభావుల వేషాధారంలో వారి గొప్పతనాన్ని చాటి అల్లూరి సీతారామరాజు వేషధారంలో భాను శ్రీ , రాణి రుద్రమదేవి వేషధారణలో మోక్ష పిల్లలు..

# ఉప ఎన్నిక గెలుపు పట్ల ఎలిగేడు కాంగ్రెస్ సంబరాలు



**ఎలిగేడు, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో ఎలిగేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. సీట్లు పంచుకుని, టపాసులు పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే విజయానికి ప్రధాన కారణం అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి, నాయకులు కోరుకంటి వెంకటేశ్వర్ రావు, పెద్ది కుమార్, గోదెల సునీల్ సాయినాథ్ రెడ్డి, అమ్ముల రమేష్, ముంజం ముత్యాలు, చింతకుంట మనోహర్ రావు, పల్లెర్ల వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కట్టుదిట్టమైన భద్రత



**కరీంనగర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ బస్టాండ్, ఆర్టీసీ కార్గో పార్సెల్ కేంద్రంలో పోలీసులు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. పోలీసు జాగిలం లియో కూడా ఈ తనిఖీల్లో పాల్గొంది. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యల్లో భాగంగా నగరంలోని రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల కదలికలను గుర్తించడానికి ఈ చర్యలు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజలు, వాహనదారులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670744 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**ధర్మపురి నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో టార్పాలిన్‌లు, తూకం యంత్రాలు, శుద్ధి యంత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని ఆయన స్పష్టం చేశారు. మిల్లర్లు తేమ శాతం లేదా రంగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సొసైటీ చైర్మన్‌లు బాధ్యతతో వ్యవహరించి పూర్తి సహకారం అందించాలని మంత్రి కోరారు. "అధికారులు, మిల్లర్లు, నిర్వాహకులు, రవాణా కాంట్రాక్టర్లు సమన్వయంతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు విజయవంతం చేయాలి" అని ఆయన పేర్కొన్నారు. మరో 15 రోజుల్లో సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని, మొక్కజొన్న రైతుల సమస్యలపై మార్క్‌ఫెడ్ అధికారులతో చర్చిస్తామని మంత్రి లక్ష్మణ్ తెలిపారు.

# బీటీ రోడ్ వేసేది ఎప్పుడు

-నల్లగొండ జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్.
-విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి..సురిగి వినయ్ కుమార్.




**దేవరకొండ నవంబర్ 14. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండలంలోని ఎంపీడీఓ ని కలిసిన అఖిల భారత యువజన సమాఖ్య నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,అఖిల భారత విద్యార్థి సమాఖ్య డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ కందుకూర్ డిండి బస్సు గత 2 వారాలు రాలేదు కారణం మొంథ తుఫాన్ కారణంగా సింగరాజుపల్లి ప్రాజెక్ట్ లోకి వరద నీరు రావడం వలన రోడ్డు మొత్తం నీటితో నిండిపోయింది బస్సు డిండి కి రాలేదు ఈ రెండు వారాల నుండి విద్యార్థులు కాలేజీకి స్కూల్ లకు వెళ్లలేని పరిస్థితి నిన్నటి నుండి మళ్లి డిండి కి బస్సు రావడం జరుగుతుంది కాని సింగరాజుపల్లి ప్రాజెక్ట్ లో ఉన్న రోడ్డు మొత్తం ప్రమాదకరంగా ఉంది కావున బస్సు డ్రైవర్ మేము రాలేము అంటున్నారు. ఎద్దైన ప్రమాదం జరిగే అకకాశం ఉంది అంటున్నారు.అదే విదంగా తవక్లాపూర్ గ్రామం నుండి నగర దుబ్బతండ మీదుగా డిండి కి బస్సు రావడానికి అవకశం ఉంది కాని నగర దుబ్బ తండ వద్ద వర్షం వచ్చి రోడ్డు కోతకు గురి అయింది .ఆ రోడ్డు మట్టి పోసి గుంతలను పూడిస్తే బస్సు వచ్చే అవకాశం ఉంది కావున దయ చేసి విద్యార్థులకు మరియు ప్రయాణికులకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని గత ప్రభుత్వంలోనే బిటి రోడ్డు నిర్మించాలని శిలాఫలకాలను ఓపెన్ చేయడం జరిగింది కాబట్టి త్వరగా బీటీ రోడ్ నిర్మించాలని ఎంపీడీఓ గారికి వినతిపత్రం అందించిన ఏఐవైఎఫ్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈ సమస్యను తమరి దృష్టికి తీసుకువస్తున్నం ఈ సమస్యను త్వరగా పరిష్కరించాల్సిందిగా కోరుతున్నామనీ వారన్నారు. ఎంపీడీఓ సానుకూలంగా స్పందించారు రేపు ఉదయం ఏఈ నీ పంపిస్తానని ఈ సమస్యను పరిష్కరిస్తామని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్, విద్యార్థులు రమేష్, సాయిచరణ్,ప్రమోద్ సిద్ధార్థ్, అనిల్,తేజసాగర్, శివ,వంశీ, సాయికుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో వ్యవస్థాపకులు శఠగోపం లక్ష్మీ నరసింహచార్యులు జయంతి సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో విద్యార్థులకు సంఘ శతాబ్ది ఉత్సవాల ప్రాధాన్యతను వివరించారు. కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, స్వదేశీ స్వబోధ, నాగరిక కర్తవ్యంపై పతకమూరి శ్రీనివాసరావు సూచనలు అందించారు. విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్, విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు, ఇతరులు తరగతులను పరిశీలించి విద్యా వ్యవస్థను పర్యవేక్షించారు. విద్యార్థులు ఆచార్యుల వేషధారణలో కాలంశాలను నిర్వహించి స్వయం పరిపాలనను ప్రతిబింబించారు. చివరగా ఆచార్యుల సమావేశంలో విద్యా విషయాలపై శ్రద్ధతో పనిచేయాలని మార్గదర్శనం చేశారు. ఈ వేడుకలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, బొడ్ల శ్రీనివాస్, గట్టు రాంప్రసాద్, కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రయినిటీ స్కూల్‌లో ఫిటిఫెస్ట్ 2025

చిల్డ్రన్స్ డే వేడుకలు




**కరీంనగర్, నవంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ సాలెహ్‌నగర్‌లోని ట్రయినిటీ – ది స్కూల్ అఫ్ లెర్నింగ్ లో చిల్డ్రెన్స్ డే సందర్భంగా ఫిటిఫెస్ట్ 2025 ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల ప్రత్యేక అసెంబ్లీ, నృత్య ప్రదర్శనలతో ప్రారంభమైన కార్యక్రమంలో చాచా నెహ్రూ పిల్లలపై చూపిన అపారమైన ప్రేమను స్మరించుకున్నారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు విద్యార్థుల కోసం వార్షిక క్రీడా పోటీలు నిర్వహించగా, ఛైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా. దాసరి మమతా రెడ్డి, ప్రిన్సిపాల్ రత్నమాల, కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఇతరులు ప్రారంభించారు. ఒలింపిక్ టార్చ్ రీలే, బెలూన్ల విడుదలతో ఉత్సాహంగా మొదలైన పోటీల్లో విద్యార్థులు పరుగు, రిలే, స్కిప్పింగ్, వాలీబాల్, కో–కో, కబడ్డీ, టగ్–ఆఫ్–వార్, లెమన్–స్పూన్ వంటి క్రీడల్లో చురుకుగా పాల్గొన్నారు. విజేతలకు పతకాలు, సర్టిఫికట్లు అందజేశారు.

# నారాయణరావపేటలో కలెక్టర్ హైమావతి పర్యటనలు

బాలల దినోత్సవ వేడుకలు



**నారాయణరావపేట,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నారాయణరావపేట మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం పలు పర్యటనలు చేపట్టారు. గుర్రాలగొంది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని, ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. జక్కాపూర్ గ్రామంలోని ఐకేపి సెంటర్‌లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, తేమశాతం తనిఖీ చేసి వెంటనే గన్నీలలో నింపి మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది హాజరు, సేవలను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే రోజు సమీకృత జిల్లా కార్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించగా, పోలీస్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలసదనం చిన్నారుల నృత్యాలు, నిషన్ బాలసదనం పిల్లల భగవద్గీత శ్లోకాలతో కార్యక్రమం ఆకర్షణీయంగా సాగింది. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, భద్రతపై అవగాహనతో పిల్లలు ఎదగాలని సూచించారు. "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పిల్లలు ఆటలు ఆడుతూ, మంచి ఆహారం తీసుకుంటూ, లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

కలెక్టర్ పమేలా సత్పతి



**చొప్పదండి,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం చొప్పదండిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్టర్, డెలివరీ రూమ్, వార్డులు, మందుల గదిని పరిశీలించారు. పేషంట్లతో మాట్లాడి వారికి అవసరమైన మందులు అందుతున్నాయా అని తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని, చికిత్స కోసం వచ్చే వారి ఆధార్, ఫోన్ నంబర్ నమోదు చేయాలని మెడికల్ ఆఫీసర్‌కు సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద పరీక్షలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేటలో వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష



**సిద్దిపేట,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష జరిగింది.డెంగ్యూ కేసుల ఫాలోఅప్, టిబి ముక్తి అభియాన్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినందుకు వైద్యాధికారులను అభినందించారు. మాతా -శిశు సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని, సి-సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని సూచించారు.హెచ్ఐఎంఎస్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సేవల్లో ఓపీ సంఖ్య పెంచాలని, ఆర్‌బీఎస్‌కే కింద హాస్టల్స్‌లో ఎనిమియా స్క్రీనింగ్ నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాల వ్యాధుల నివారణకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.రక్త నమూనాలను ప్రతిరోజూ సేకరించి టీ-హబ్‌కు పంపాలని, 30 ఏళ్లు పైబడిన వారికి స్క్రీనింగ్, పిల్లలకు 100% టీకాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పనితీరు మెరుగుపరచి జిల్లాను ఆరోగ్య సేవల్లో ముందంజలో నిలపాలని సిబ్బందిని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ ధనరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీహార్ విజయం

## - మోడీ ఫ్యాక్టర్, డబుల్ ఇంజిన్ సర్కార్



**పెద్దపల్లి,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించడంతో పెద్దపల్లి బీజేపీ నాయకులు భానసంచ పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరిపారు.243 సీట్లలో 200 పైగా సీట్లలో ఎన్డీయే ఆధిక్యంలో ఉండగా, మహాఘట్‌బంధన్ 36 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ పోటీ చేసిన 60 సీట్లలో ఒక్క సీటులో మాత్రమే ముందంజలో ఉంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి ఎన్డీయే దూసుకుపోయి దేశమంతా కాషాయం శోభతో మెరిసింది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చరిష్మా, అభివృద్ధి నినాదం, డబుల్ ఇంజిన్ సర్కార్ హామీలు ఓటర్లలో పాజిటివ్ సెంటిమెంట్ రగిలించాయి. కేంద్ర పథకాలతో బీహార్‌లో మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం మెరుగుపడటంతో ఎన్డీయేపై ఓట్ల వర్షం కురిసింది.హైవోల్టేజ్ పోరులో ఎన్డీయే మరోసారి జయభేరి మోగించగా, మహాఘట్‌బంధన్ ఘోర పరాజయం వైపు పయనించింది. రాబోయే పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో కూడా ఇదే జోష్ కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం నేటి బాలలే రేపటి పౌరులు



**పెద్దపల్లి,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే జీవితంలో అన్ని సాధించగలుగుతారని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ అన్నారు.పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శ్రీధర్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని, బాల్యం ఎంతో గొప్పదని, తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ, మంచి విద్యను అందిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సూచించారు.శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, చిన్నపిల్లల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీహార్ విజయం పై బీజేపీ సంబరాలు



**మర్రిగూడ, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులు విజయం సాధించడంపై ఎరగండ్లపల్లి బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకుడు నారోజు కుమారస్వామి ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి.ఎరగండ్లపల్లి చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుతూ పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. బీహార్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం పట్ల విశ్వాసం చూపి ప్రధాని మోదీకి మద్దతు తెలిపారని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పంగ యాదయ్య, మండల కార్యదర్శి డి. శోభన్ బాబు, బూత్ అధ్యక్షులు అవచాల దామోదర్, పంగ లక్ష్మణ్, పంగ శేఖర్, ఐతగోని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి తెలంగాణ భవిష్యత్తు

## నేటి బాలలపై ఆధారపడి ఉంది



**మంచిర్యాల,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంది" అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2047 రైసింగ్ తెలంగాణ విజన్ లో పిల్లల పాత్ర అత్యంత కీలకమని, 0-18 ఏళ్ల వయసు ఉన్న వారందరూ పిల్లలుగా పరిగణించబడతారని, వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.బాలికలు తమ హక్కులను తెలుసుకోవాలని, దాడులు-వేధింపులను నిర్మూలించేందుకు సమాజం కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా, ధైర్యంగా ఎదగడానికి ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేస్తూ నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం అందిస్తున్నదని తెలిపారు."మా రోజు- మా హక్కు" నినాదంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంతకాల సేకరణ, కేక్ కట్ చేసి బాలలకు జ్ఞాపికలు అందజేశారు.ఈ వేడుకలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు

## - రవీంద్రభారతిలో ఘనంగా బాలల దినోత్సవం



**హుస్నాబాద్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బాలల హక్కుల ప్రజావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ఘనంగా ప్రదానం చేశారు.ప్రముఖ సంఘ సేవకులు ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీలో జరిగిన బాంబు పేలుడులో మృతుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు.రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులని, విజ్ఞానం, క్రీడలు, సంస్కృతి, సాంప్రదాయాల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రజావేదిక రెండు దశాబ్దాలుగా కృషి చేస్తోందని తెలిపారు.కార్యక్రమంలో అవార్డు గ్రహీత విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, కోలాటం బృందాల నృత్యాలు, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ కళాకారులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో కాంగ్రెస్ సంబరాలు



**హుస్నాబాద్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచి ఘనంగా సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, మాజీ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, మండల అధ్యక్షుడు బంక చందుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పాఠశాలను సందర్శించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు విద్యార్థుల రాకపోకలు, పాఠశాల ప్రహరీ గోడ, ప్రయాణ భత్యం, రైతులకు స్థల కేటాయింపు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామ యువకులు ప్రజల ఆధ్వర్యంలో కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# మంథని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ సంబరాలు



**మంథని,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించడంతో మంథని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరిపి సీట్లు పంపించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల ఎంకన్న, సింగర్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, ఇతర నేతలు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయం ప్రజా పాలనకు నిదర్శనమని, అభివృది సంక్షేమమే ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, యువత ఉపాధి, మహిళా శక్తీకరణ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి పేద ఇంటికి తెల్ల రేషన్ కార్డు, సన్నబియ్యం అందించడం తమ ఘనత అని అన్నారు.జూబ్లీహిల్స్ విజయోత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఘనవిజయం సాధిస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# వెంకట్రావుపల్లి పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం, బాలల దినోత్సవం



**రామడుగు,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వెంకట్రావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం, బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆనందకరమైన బాల్యాన్ని అందించాలని, వారితో సమయం గడపాలని, కోపంతో కాక ప్రశాంతంగా స్పందించాలని సూచించారు. పిల్లలకు తగిన స్వేచ్ఛ ఇవ్వాలని పిలుపునిచ్చారు.తదనంతరం బాలల దినోత్సవం వైభవంగా జరగగా, విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో ఒకరోజు స్వయంపాలన దినోత్సవంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాకర్, రవీందర్, ఆంజనేయులు, శ్యామదత్తు, గీతా, శ్రీలతతో పాటు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం

**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పవిత్ర కార్తీక మాసం సందర్భంగా హనుమాన్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం నిర్వహించనున్నారు. ఉసిరి చెట్టు కింద జరిగే ఈ కార్యక్రమానికి సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై భోజనాలు స్వీకరించి వేడుకను విజయవంతం చేయాలని సంఘం కోరుతోంది.ఈ వనభోజనం ఆదివారం ఉదయం 10:30 గంటలకు కొత్తపల్లి రామాలయంలో జరగనుంది.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా బాలల దినోత్సవం




**పెద్దపల్లి,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గాయత్రి విద్యానికేతన్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. సుమారు 150 మంది చిన్నారులు వైద్యులు, ఉపాధ్యాయులు, పోలీస్, మిలిటరీ అధికారులతో పాటు జాతీయ నాయకులు, రాజులు, చక్రవర్తుల వేషధారణలో అలరించారు. సమాజంలోని అంశాలను ప్రతిబింబిస్తూ చేసిన అభినయాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఉత్సాహానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ, “నేటి బాలలే రేపటి పౌరులు. చిన్నప్పటి నుంచే సంస్కృతి, విలువలు, సమాజానికి ఉపయోగపడే విషయాలపై అభిరుచి పెంపొందించాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అల్లంకి శ్రీనివాస, ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీఆర్పీ పెద్దపల్లి జిల్లా కొత్త కమిటీ ప్రకటన





**పెద్దపల్లి నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న శుక్రవారం ప్రకటించారు. మంథని ఉప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట ఉదయ్ జిల్లా అధ్యక్షుడిగా, సుల్తానాబాద్‌కు చెందిన చల్ల సాయి కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. గతంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉన్న ఉదయ్‌కి ఈ కీలక బాధ్యతలు అప్పగించడంతో పార్టీ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మల్లన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రత్యేక కార్యాచరణతో పార్టీని ముందుకు తీసుకెళ్తానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేలా సభలు, సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. నూతన కమిటీని పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుండావేణ స్వామి, అడ్లూరి గంగారం, శివదాస్, దాసరి రాజయ్య, పూరెల్ల శ్రీనివాస్ గౌడ్, భూపెల్లి ప్రసాద్, బెజ్జంకి రమేష్, కందికట్ల రమేష్, మారుతి, మురళి, సాయి, ప్రవీణ్, నర్ల శ్రీనివాస్, నర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ సర్కిల్‌లో రికార్డులు తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ



**తిమ్మాపూర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిగురుమామిడి, గన్నేరువరం, ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అండర్ ట్రయల్ కేసుల రికార్డులు, కంప్లైంట్ సెల్ ద్వారా అందిన ఫిర్యాదుల రిజిస్టర్, నెలవారీ క్రైమ్ రిపోర్టుల నిర్వహణ తీరును సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ నుంచి వివరాలు తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, ఎస్సైలు శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, సాయికృష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు



**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఘనంగా సంబరాలు జరిగాయి. సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బ్యాండ్ వాయించి, టపాసులు కాల్చి, స్వీట్లు పంచి కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేస్తూ ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే ఫలితాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేస్తూ, డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నోటుబుక్స్, పెన్నులు పంపిణీ




**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిల్డ్రన్స్ డే సందర్భంగా కొత్తపల్లి మండలం తారకనగర్ చింతకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలు చదువుతున్న ఈ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులు భవిష్యత్తులో కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు లయన్ చిలుపూరి రాములు, లయన్ బండారి గంగాధర్, లయన్ వూట్ల దేవయ్య, లయన్ లేడీ వూట్ల వనిత, ప్రధానోపాధ్యాయుడు అశోక్ రావు, ఉపాధ్యాయులు, స్థానిక అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఐకెపి హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



మల్లేశం బుచ్చన్న యాదవ్

**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఐకెపి సెంటర్లలో పనిచేస్తున్న హమాలి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు మొగిలిపాలెం మల్లేశం, ప్రధాన కార్యదర్శి కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వివిధ మండలాల్లోని హమాలి కార్మికుల (ఏఐటీయూసీ) మండల కన్వీనర్లను ప్రకటించారు. ప్రతి గ్రామంలో హమాలీలను ఐక్యం చేసి హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం చేయాలని వారు పిలుపునిచ్చారు. కరీంనగర్ రూరల్‌కి నాలం భూమయ్య, నగరానికి మామిడిపల్లి శంకరయ్య, కొత్తపల్లి గొల్లపల్లి రాజయ్య, గంగాధర రాగం అనిల్, చొప్పదండి ముద్దసాని శంకరయ్య, రామడుగు బండారి ఎల్లయ్య, తిమ్మాపూర్ పినిచెట్టి రాజు, గన్నేరువరం మునిగంటి రాములు, శంకరపట్నం గాదె రాములు, మానకొండూరు పిట్టల సత్తయ్య, వీణవంక ఊగంటి రాజు, జమ్మికుంట వంగ ఓదెలు, ఇల్లంతకుంట గొర్రె అనిల్, చిగురుమామిడి బోయిని సంజీవ్, సైదాపూర్ ఓజ్జా కొమురయ్యలను కన్వీనర్లుగా నియమించారు. జిల్లాలో హమాలి కార్మికుల సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని మల్లేశం, బుచ్చన్నలు స్పష్టం చేశారు.

## ఉచితంగా మొక్కజొన్న విత్తనాల పంపిణీ



**హుస్నాబాద్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బోరింగ్ తండాలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, రాజేంద్రనగర్ మొక్కజొన్న పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా 25 మంది రైతులకు డిహెచ్ఎం -206 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. సుశీల మాట్లాడుతూ ఈ రకం నీటి ఎద్దడిని, ఎండు తెగులను తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి మాట్లాడుతూ యాసంగి సీజన్‌కు యూరియా సరిపడా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. డా. సంతోష్ కుమార్, డా. పల్లవి రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న పంట వేసుకుంటే అధిక నికర ఆదాయం వస్తుందని, వడగండ్ల నుంచి కూడా రక్షణ లభిస్తుందని వివరించారు. తరువాత రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా, విస్తరణ అధికారి శ్రీలత, అక్కన్నపేట మండల రైతులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని బండి సంజయ్ పిలుపు



**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పాలక మండలి ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానెల్ విజయం సాధించిన సందర్భంగా బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, పాలకవర్గ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ బండి సంజయ్ అందించిన మార్గదర్శకత, సహకారం విజయానికి బలమైన ఆధారమైందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని, తన రాజకీయ జీవితం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా ప్రారంభమైందని గుర్తుచేశారు. బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ కర్ర రాజశేఖర్, పాలకవర్గ సభ్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావును కూడా పాలకవర్గం సత్కరించింది.

## ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్




**కరీంనగర్ నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో తాగునీరు, మూత్రశాలలు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం విద్యార్థుల చదువులకు ఆటంకంగా మారిందని తెలిపారు. కళాశాల పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో పాములు, విషకీటకాలు తరచూ క్లాసుల్లోకి వస్తున్నాయని, జంతువులు కూడా లోపలికి రావడం ఇబ్బందికరమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకుని మూత్రశాలలు నిర్మించి, తాగునీరు ఏర్పాటు చేసి, కళాశాల భవనాన్ని సక్రమంగా అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సన్నీ, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం సరస్వతి కొలువైన దేవాలయం




**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ప్రధానాచార్యులు కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలుగా పౌర సమాజ మస్తిష్కాలను పదును పెడుతూ విజ్ఞాన విక్రయం సమాజాలను నిర్మిస్తున్నాయని అన్నారు. పుస్తక పఠనం ద్వారా మెదడు చురుకుదనం, విషయ పరిజ్ఞానం, సృజనాత్మకత, లక్ష్య సాధన, ప్రత్యేక గుర్తింపు లాంటి ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. గ్రంథాలయ ఉద్యమానికి విశేష కృషి చేసిన ఎస్.ఆర్. రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, పి.ఎన్. పనికర్, అయ్యంకి వెంకట రమణయ్యల సేవలు మరువలేనివని కొనియాడారు. సభాధ్యక్షత వహించిన గ్రేడ్-1 సెక్రటరీ అర్జున్ యువత క్రమశిక్షణతో జీవితంలో లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రేరియన్ సరిత విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి మధుసూదన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ మధుమేహ దినోత్సవం




**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. లైఫ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఉషా కందాల్ హాస్పిటల్ వైద్య నిపుణుడు డాక్టర్ భరద్వాజ్ మధుమేహం ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నదని, యువతలో జీవనశైలి మార్పులు దీనికి కారణమని పేర్కొన్నారు. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ మధుమేహ నివారణలో కీలకమని ఆయన సందేశం ఇచ్చారు.ఉపన్యాసం అనంతరం విద్యార్థుల కోసం బ్లడ్ గ్రూపింగ్ క్యాంప్, అధ్యాపకుల కోసం షుగర్ స్థాయి పరీక్షలు నిర్వహించారు. చిన్న మార్పుల ద్వారా పెద్ద సమస్యలను నివారించవచ్చని ఆరోగ్య పరీక్షల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సి.ఓ.ఈ శ్రీనివాసరెడ్డి, అకాడెమిక్ కోఆర్డినేటర్ డా. మనోజ్ కుమార్, కోఆర్డినేటర్ II డా. విద్య, విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వైశ్యభవన్‌లో 108 కుండముల గాయత్రి మహాయజ్ఞం



**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అఖిల విశ్వ గాయత్రి పరివాం –శాంతికుంజ్ హరిద్వార్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో 108 కుండముల గాయత్రి మహాయజ్ఞం వైభవంగా జరగనుంది.ఈ మహాయజ్ఞం నవంబర్ 21, శుక్రవారం ఉదయం 8.30 గంటలకు కరీంనగర్ వైశ్యభవన్‌లో ప్రారంభం కానుంది. గీతభక్త సమాజ సభ్యులకు ఆహ్వాన పత్రికను యజ్ఞ నిర్వాహకులు నడిమెట్ల రాజేశం, గాయత్రి వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు బండ సత్తయ్య, కార్యదర్శి ఉప్పుల రామేశం అందజేశారు.సభ్యులు, భక్తులు పాల్గొని యజ్ఞాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు క్రమశిక్షణతో కఠోరంగా శ్రమించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. చదువుపైనే ధ్యాస పెట్టాలని, అనవసర విషయాలను పట్టించుకోవద్దని ఆమె పిలుపునిచ్చారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ నెహ్రూ చిత్రపటానికి నివాళు లర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగి మంచి ఫలితాలు సాధించాలని ఆమె పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చిన్నారులు ఆనందంగా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు, వృత్తి ప్రదర్శనలు ఆకట్టుకోగా, ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నాయకులు శ్రీకారం ప్రకాష్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**రైల్వే కోడూరు నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని రెడ్డివారి పల్లి కి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీకారం ప్రకాష్ జన్మదినోత్సవం బుధవారం నాడు పురస్కరించుకున్న సందర్భంగా పార్టీలోని నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ముద్ద పోలు రామసుబ్బయ్య, ముద్దపోలు సభాపతి, వరికూటి నాగరాజు, కొమ్మ మనోహర్, ముత్యాల కిషోర్, దాసరి వీరేంద్ర, నాగోలు అమర్నాథ్, గార్లపాటి పెంచలయ్య, కొక్కంటి మహేష్, అంకిపల్లి సంజు నాయకులు కార్యకర్తలు శాలువాలతో సన్మానించి పూలమాలతో సత్కరించడం జరిగింది.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బాలలదినోత్సవం



**హుస్నాబాద్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బాలలదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శఠగోపం లక్ష్మీనరసింహాచార్యులను స్మరించుకున్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ముఖ్యంగా 2వ తరగతి పిల్లలు చూపిన చురుకుదనం అందరినీ ఆకట్టుకుంది. బాగా బోధించిన వారికి మొదటి, రెండవ బహుమతులు అందజేశారు.మాతాజీలు పిల్లలుగా మ్యూజికల్ చైర్, కోలాటం ఆటలు ఆడి ఆనందించారు. ఈ సందర్భంగా బహుమతులను కార్యదర్శి బబ్బుల రవీందర్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రధానాచార్యులు శ్రీలత, కోశాధికారి బొమ్మగాని సతీష్, మాతాజీలు, ఆచార్యులు పాల్గొన్నారు.

# బీహార్ విజయోత్సవం సందర్భంగా జగిత్యాలలో బిజెపి సంబరాలు



**జగిత్యాల, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

బీహార్‌లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా జగిత్యాల తహసిల్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. పట్టణ శాఖ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా ఎన్నికల ఫలితాలు ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, రూరల్ మండల అధ్యక్షుడు ఇట్నేని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంకేట సందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సాంబార్ కళావతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ధోనికేలా నవీన్, కార్యాలయ కార్యదర్శి జింబర్తి దివాకర్, అలాగే సుధా వేణి, మహేష్, మర్రిపల్లి సత్యం, కాయతి శంకర్, చిట్యాల రాము, గుండేటి గోపి, రాపర్తి రాజు, వైకుంఠం, గొల్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అండగా సహాయం



**హుస్నాబాద్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లలు, చదువుకునే విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ సహాయక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థినికి ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి అనిల్, బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ నిర్మల, మహిళలు పాల్గొన్నారు. బాలవికాస సంస్థ సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో బాలల దినోత్సవ సంబరాలు



**కరీంనగర్,నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు జోష్‌గా, ఉత్సాహంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నెహ్రూ సేవలు విశిష్టమని, ఆయన మార్గదర్శకాలను అనుసరించి విద్యార్థులు లక్ష్యసాధనలో ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులు వినోదాత్మక కార్యక్రమాలతో ఆకట్టుకోగా, “పిల్లల మాట బంగారు బాట, పిల్లలు దేవుళ్లు –చల్లని వారు” అనే నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు విద్యార్థులు నెహ్రూ వేషధారణలో పాల్గొని తోటి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నిరుపేద యువతి పెళ్లికి వాకర్స్ ఇంటర్నేషనల్ సహాయం





**కరీంనగర్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం, కరీంనగర్‌లో వాకర్స్ అసోసియేషన్ సలహాదారు శ్రీ పెంచాల కిషన్ రావు దాతృత్వ హృదయంతో నిరుపేద యువతి పెళ్లి కొరకు 35,000 విలువైన పుస్తె మట్టెలు అందజేశారు.సుల్తానాబాద్ మండలం గర్రెపల్లికి చెందిన పెళ్లి కుమారుడు స్వామికి ఈ పుస్తె మట్టెలు ఈరోజు ఉదయం స్టేడియంలో అందజేయడం జరిగింది.వాకర్స్ ఇంటర్నేషనల్ “నడవండి - నడిపించండి, మానవసేవయే మాధవసేవ, ఆరోగ్యమే మహాభాగ్యం” అనే నినాదంతో ముందుకు సాగుతూ, కష్టకాలంలో ఉన్న వారికి సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ 304 డిస్టిక్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు, గవర్నర్ ఎలెక్ట్ గుడిపాటి రమణారెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ గొట్టుముక్కల రవీందర్, చీఫ్ కోఆర్డినేటర్ బూర జగదీశ్వర్ గౌడ్, లీగల్ అడ్వైజర్ రఘునందన్ రాజ్, మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి నీలం లక్ష్మణ్ సమక్షంలో పుస్తె మట్టెలు అందజేయబడ్డాయి.ఈ దాతృత్వ కార్యక్రమానికి శ్రీ పెంచాల కిషన్ రావును వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ బృందం అభినందించింది.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు



**పెద్దపల్లి, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాగినేడు, రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, మధుమేహం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. “ఆరోగ్యకరమైన రేపటి కోసం ు కలిసికట్టుగా అవగాహన మరియు కార్యాచరణతో మధుమేహాన్ని జయించుదాం” అన్న నినాదంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ పలు కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. మధుమేహ నియంత్రణలో సరైన ఆహారపు అలవాట్లు, నియమిత వ్యాయామం, కాలానుగుణ ఆరోగ్య పరీక్షలు కీలకమని ఆమె సూచించారు. అదేవిధంగా, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, నిర్ధారణ అయిన వారికి తగిన మందులు కూడా ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ, రాగినేడు వైద్య అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, రాఘవపూర్ వైద్య అధికారి డాక్టర్ మమత, జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ టి. రాజేశం మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీహార్‌లో అడ్రస్ లేని ప్రశాంత్ కిశోర్

## వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం

**పాట్నా –నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పీకే అంటే ప్రశాంత్ కిషోర్.. పేరు తెలియని వారు దేశంలో ఉండరేమో. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్ తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిషోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జన్ సురాజ్ పార్టీ ని స్థాపించారు. తొలిసారి స్వరాష్ట్రం బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం



కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు సరికదా సింగిల్ డిజిట్ కూడా అనుమానంగానే ఉంది. బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టా÷–గ్ర÷ట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తానీ నిర్ణయం తీసుకున్నట్టు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.

## 110 సీట్లలో పర్యటిస్తే ఒక్కటీ గెలవలేదు!..

-బీహార్‌లో రాహుల్‌కు గట్టి ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



బీహార్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నిరాశను మిగల్చడమే కాదు .. ఈ ఏడాది ఆగస్టులో రాష్ట్రంలో సుదీర్ఘ యాత్రను నిర్వహించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి గట్టి ఎదురుదెబ్బేనని చెప్పాలి. గతంలో చేసిన రెండు యాత్రల వల్ల ఇదివరకు జరిగిన కొన్ని ఎన్నికలలో తమ పార్టీ బలోపేతం అయిందని సంతోషించిన కాంగ్రెస్‌కు బీహార్ ఫలితాలు ఆశాభంగం కలిగించాయి. ససారాంలో ప్రారంభమై పాట్నాలో ముగిసిన రాహుల్ యాత్ర 25 జిల్లాలను దాటుకుంటూ మొత్తం 110 అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టింది. దాదాపు 1,300 కిలోమీటర్లు సాగింది. అయితే రాహుల్ యాత్ర సాగిన మార్గంలో ఉన్న ఏ ఒక్క నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని చేకూర్చకపోవడం గమనార్హం. రాహుల్ గతంలో చేసిన యాత్రల వల్ల 2024 లోక్‌సభ ఎన్నికలలో మెరుగైన ఫలితం, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం దక్కిందని కాంగ్రెస్ విశ్వసిస్తోంది. బీజేపీ, ఎన్నికల కమిషన్‌పైన రాహుల్ చేసిన ఓటు చోరీ ప్రచారం బీహార్ ఓటర్లపై ఎటువంటి ప్రభావాన్ని చూపించలేకపోయింది.బీహార్ ఎన్నికల ఓటమిపై కాంగ్రెస్‌లో ఆత్మపరిశీలన ఇంకా మొదలు కానప్పటికీ మహాఘట్‌బంధన్‌లో ఏర్పడిన అనైక్యతే ఆ కూటమికి ప్రతికూలంగా మారినట్లు కనపడుతోంది. అనేక నియోజకవర్గాలలో జరిగిన స్నేహపూర్వక పోటీలు కాంగ్రెస్‌తోపాటు ఆర్‌జేడీని కూడా దెబ్బతీసినట్లు కనపడుతోంది.

## పంజాబ్‌లోని తర్న్ తరన్ ఉప ఎన్నికల్లో ఆప్ విజయం




**చండీగఢ్ –నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పంజాబ్‌లోని తర్న్ తరన్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఈ స్థానాన్ని నిలబెట్టుకున్నది. ఆ పార్టీ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు 12,091 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. గతంలో శిరోమణి అకాలీదళ్ పార్టీకి చెందిన ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. శిరోమణి అకాలీదళ్ అభ్యర్థి, ఆజాద్ గ్రూప్ నాయకురాలు సుఖ్విందర్ కౌర్ 30,558 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు.కాగా, కాంగ్రెస్ అభ్యర్థి కరణ్‌బీర్ సింగ్ 27,571 ఓట్లతో మూడో స్థానంలో ఉండగా బీజేపీ అభ్యర్థి హర్జిత్ సింగ్ సంధుకు కేవలం 6,239 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఈ ఏడాది జూన్‌లో ఆప్ సిట్టింగ్ ఎమ్మెల్యే కశ్మీర్ సింగ్ సోహల్ మరణంతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. మరోవైపు తర్న్ తరన్ ఉప ఎన్నికలో ఆప్ విజయంపై ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. పని చేసే రాజకీయ పార్టీని పంజాబ్ ప్రజలు ఇష్టపడుతున్నట్లు ఈ గెలుపు ద్వారా స్పష్టమైందని తెలిపారు. పంజాబ్ మరోసారి ఆప్ పట్ల నమ్మకాన్ని వ్యక్తం చేసిందని అన్నారు. సీఎం భగవంత్ మాన్ నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు.

# బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా మైథిలీ ఠాకూర్

**న్యూ ఢీల్లి–నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆధ్యాత్మిక, జానపద గీతాలను ఆలపిస్తూ మైథిలీ ఠాకూర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించారు. ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో కూడా ఆమె రికార్డు నెలకొల్పారు. బీహార్ అసెంబ్లీ కి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా నిలిచారు. మైథిలీ ఠాకూర్ అలీనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఆమె.. ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు.దాంతో తొలిసారి బీహార్ అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. వాస్తవానికి 2008లో అలీనగర్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత బీజేపీ ఇక్కడ తొలిసారి జయకేతనం ఎగురవేసింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఆమెకు 1.1 కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇక ఫేస్‌బుక్‌లో అయితే 1.4 కోట్ల మంది ఆమెను



అనుసరిస్తున్నారు. 2024లో శబరి మీద పాడిన ఆమె పాట ప్రధాని మోదీని ఆకర్షించింది. ప్రధాని ఆమెపై ప్రశంసల జల్లు కురిపించారు. మైథిలీ ఠాకూర్ 2000 జూలై 25న మధుబనిలోని బేనిపట్టిలో జన్మించారు. ఆమె తండ్రి రమేశ్ ఠాకూర్ శాస్త్రీయ సంగీతకారుడు, గాయకుడు, టీచర్. తల్లి భారతి గృహిణి. రమేశ్ చిన్నప్పటి నుంచే కుమార్తెకు శాస్త్రీయ సంగీతం నేర్పించారు. ఆమె సోదరులు అయాచీ, రిషబ్ కూడా సంగీతం నేర్చుకున్నారు. ఆమె తన జానపద పాటలతో సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు.తమ పిల్లల సంగీత సాధన ఇతరులకు ఇబ్బందిగా మారుతుండటంతో 17 సార్లు ఇళ్లు మారినట్లు మైథిలీ తల్లి భారతి ఓ సందర్భంలో మీడియాకు వెల్లడించారు. తాము చిన్న గదులను అద్దెకు తీసుకొని జీవనం సాగించినట్టు తెలిపారు. 2017లో ఎట్టకేలకు ఆ కుటుంబం సొంత ఇల్లు కొనుగోలు చేసింది. ఆ తర్వాత 2020లో ఓ అపార్ట్‌మెంట్‌లోకి మారారు. 2023లో ఎన్నికల కమిషన్ ఆమెను మధుబనికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికచేసింది. ఆ తర్వాత సంవత్సరమే ప్రధాని మోదీ అవార్డు అందజేశారు

## చెట్టును ఢీ కొట్టిన మినీ బస్సు..

### ఐదుగురు చైనా పర్యాటకులు మృతి

**బాలి –నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇండోనేషియా రాజధాని బాలిలో చైనా పర్యాటకులతో వెళుతున్న మినీ బస్సు శుక్రవారం ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా, ఎనిమిది మంది



గాయపడినట్లు అధికారులు తెలిపారు. డ్రైవర్ బస్సుపై నియంత్రణ కోల్పోవడంతో వాహనం రహదారి నుండి పక్కనే ఉన్న తోటలోకి దూసుకువెళ్లి చెట్టును ఢీకొందని అన్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించామని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని అన్నారు.

## పార్కింగ్ లేని వైన్స్ దుకాణాలకు అనుమతులు ఇవ్వకూడదని విజ్ఞప్తి




**హుస్నాబాద్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్కింగ్ సౌకర్యం లేని వైన్స్ దుకాణాలకు అనుమతులు ఇవ్వకూడదని జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ సీఐలకు భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. 2025 ప్రభుత్వ టెండర్ ప్రకారం కొత్తగా వైన్స్ దుకాణాలు ఏర్పాటు చేయనున్న సందర్భంలో, పార్కింగ్ స్థలం లేని దుకాణాలకు అనుమతులు ఇవ్వడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా పార్కింగ్ సౌకర్యం లేకుండా అనుమతులు ఇవ్వడం వల్ల రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ సమస్యలు, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. ఈసారి కొత్తగా అనుమతులు మంజూరు చేసే సమయంలో పార్కింగ్ సౌకర్యం ఉన్న దుకాణాలకే అనుమతులు ఇవ్వాలని, లేకపోతే వాహనదారులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, సిద్దిపేట్ జిల్లా పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## కేరళ ఇ/మీ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




**హుస్నాబాద్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక కేరళ ఇ/మీ హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ, పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని చిల్డ్రన్స్ డేను జరుపుకుంటున్నామని, నెహ్రూ గారికి పిల్లలంటే ఎంతో ఇష్టమని గుర్తుచేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠాలు బోధిస్తారు, విద్యార్థులను క్రమబద్ధం చేస్తారు అనే అనుభవాన్ని పిల్లలు స్వయంగా అనుభవించారు. ఒకరోజు టీచర్లుగా వ్యవహరించిన విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో చైర్మన్ ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్, సెక్రటరీ కరస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల ఇబ్బందులు పట్టించుకోవాలని విజ్ఞప్తి



**హుస్నాబాద్, నవంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పత్తి పంట రైతులు మద్దతు ధర పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి అమ్మకానికి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా 24 అంశాలు నమోదు చేయాల్సి వస్తోందని, తేమ శాతం ఎక్కువగా ఉంటే తిరస్కరించడంతో ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎకరానికి 12 క్వింటాళ్లు కొనుగోలు చేస్తే, ఇప్పుడు 7 క్వింటాళ్లకు తగ్గించారని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. యాప్‌ను రద్దు చేసి, రైతులు సులభంగా పత్తి అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రైతులు ఐలయ్య, అంజవ్వ, బాలయ్య పాల్గొన్నారు.